RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 277 బుధవారం 07 - 05 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## ఆర్టీసీ కార్మికుల

# సమ్మె వాయిదా

- ఫలించిన చర్చలు
- ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మె వాయిదా
- మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ చర్చలు సఫలం
- ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారుల కమిటీ ఏర్పాటు




ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మె వాయిదా పడింది. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ చర్చలు సఫలం అవ్వడంతో సమ్మె వాయిదా పడింది. ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ అధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. నవీన్ మిత్తల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్‌తో కమిటీ ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేశారు. ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారం సూచించనుంది. వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. మళ్లీ సమ్మెకు దిగుతాం : సమ్మె కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని ఆర్టీసీ జేఏసీ ప్రకటించింది. ప్రస్తుత పరిస్థితుల్లో - మిగతా 2 లో

## ఉన్నది ఉన్నట్లు చెబితే తప్పేముంది



- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి సీతక్క
- బీఆర్ఎస్ నేతలకు కౌంటర్
- కాంగ్రెస్ పార్టీ పేద, బడుగుబలహీన, వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం, సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తున్నాం

ఉన్నది ఉన్నట్లు చెబితే తప్పేముంది అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఉద్దేశించి మంత్రి సీతక్క అన్నారు. ఉద్యోగుల సమ్మెపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల విపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నాయి. దీనిపై మంత్రి సీతక్క స్పందిస్తూ.. బీఆర్ఎస్ నేతలకు కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్ లో సన్నబియ్యం లబ్దిదారుడి ఇంట్లో భోజన కార్యక్రమానికి హాజరైన సీతక్క.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు అనేక హామీలు ఇచ్చి, ప్రజల ఆస్తిని ఆయన తాబేదారులకు పంచిపెట్టాడని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పేద, బడుగుబలహీన, వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం, సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అంటే పత్తా లేకుండా పోయాడని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నప్పుడు సత్తా ఉందన్నారని, అధికారం పోయాక అసెంబ్లీకి కూడా రాకుండా పత్తా లేకుండా పోయాడని అన్నారు. మీటింగులకు వచ్చి తిడతాడు కానీ అసెంబ్లీ - మిగతా 2 లో

## గాలి జనార్దన్‌రెడ్డి సహా

# నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష



- ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు
- ఛార్జిషీట్‌లో గాలి జనార్దన్‌రెడ్డి, మెఫజ్ అలీఖాన్, సబితా ఇంద్రారెడ్డి, వీడీ రాజగోపాల్, కృపానందం, బీవీ శ్రీనివాసరెడ్డి పేర్లు
- నిర్దోషిగా 2004-09 మధ్య గనులశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

అనంతపురం జిల్లా ఓబుళాపురం మైనింగ్ కేసులో హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టు నేడు తుది తీర్పు వెలువరించింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా ఐదుగురిని దోషులుగా తేల్చింది. ఏ2 గాలి జనార్దన్‌రెడ్డిని దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు ఏడేళ్ల జైలుశిక్ష విధించింది. దోషులు అందరికీ ఏడేళ్ల జైలుశిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తున్నట్లు పేర్కొంది. ఏ3 వీడీ రాజగోపాల్‌ను, ఏ4 ఓఎంసీ కంపెనీని, ఏ7 మెఫజ్ అలీఖాన్‌ను - మిగతా 2 లో

## రాష్ట్రవ్యాప్తంగా

# కలాం విగ్రహాలు

- ఉమ్మడి జిల్లాల్లో ఏర్పాటుకు నిర్ణయం
- సచివాలయంలో అబ్దుల్ కలాం విగ్రహం ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ తయారు చేసిన విగ్రహాలు రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని నిర్ణయం



వైబ్రంట్స్ ఆఫ్ కలాం అనే సంస్థ రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాలు ఏర్పాటు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంకు చెందిన వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ వ్యవస్థాపకులు విజయ్ కలాం నేతృత్వంలో ఈ విగ్రహాలు ఏర్పాటు అవుతున్నాయి. రాష్ట్రంలో ఏర్పాటు చేసే ఈ విగ్రహాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు చూపించేందుకు సచివాలయానికి తీసుకుచ్చారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం విగ్రహ ఆకృతిని సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ్ కలాం మాట్లాడుతూ, పదేళ్లుగా - మిగతా 2 లో

# మే 7 నుంచి రేషన్ కార్డు దరఖాస్తుల ప్రారంభం

- నెల రోజులు మాత్రమే గడువు
- స్మార్ట్ రేషన్ కార్డు, క్యూ ఆర్ కోడ్‌తో జారీ
- బుధవారం నుంచి రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరిస్తామన్న మంత్రి నాదెండ్ల మనోహర్
- కొత్త కార్డులు, మార్పులు-చేర్పులు, చిరునామా మార్చుకోవచ్చని వెల్లడి




కొత్త రేషన్ కార్డుల జారీ ఈ-కేవైసీ కోసం ఆలస్యం అయ్యిందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బుధవారం నుంచి (మే 7వ తేదీ) రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీకి దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. కొత్త కార్డులు జారీ, రేషన్ కార్డులు స్ప్లిట్, కొత్త సభ్యుల చేరిక, చిరునామా మార్పులు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. 3.28 లక్షల దరఖాస్తులు రేషన్ కార్డు మార్పు కోసం వచ్చాయని తెలిపారు. నెల పాటు కొత్తగా దరఖాస్తులు చేసుకోవచ్చు: స్మార్ట్ రేషన్ కార్డు, క్యూ ఆర్ కోడ్‌తో జారీ చేస్తామన్నారు. కుటుంబసభ్యుల పేర్లు అన్నీ చక్కగా కనిపించేలా స్మార్ట్ కార్డు జారీ ఉంటుందని మంత్రి వెల్లడించారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా రేషన్ తీసుకున్న వివరాలు కనిపించేలా ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఈ కార్డు వెసులుబాటు కల్పిస్తుందన్నారు. ఒక నెల పాటు కొత్తగా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. వచ్చే నెల నుంచే స్మార్ట్ కార్డులు: గ్రామ వార్డు సచివాలయాలకు వెళ్లి పౌరులు తమ వివరాలు తెలుసుకోవచ్చన్నారు. 4.24 కోట్ల మందికి స్మార్ట్ కార్డు జారీ అవుతుందని అన్నారు. జూన్ మాసం నుంచే స్మార్ట్ కార్డులు జారీ అవుతాయన్నారు. ప్రస్తుతం 95 శాతం మేర ఈ-కేవైసీ పూర్తి అయ్యిందని, ఈ-కేవైసీ పూర్తి అయిన వాళ్లు కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వాట్సప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు: వాట్సప్ గవర్నెన్స్ ద్వారాను ఈ నెల 12వ తేదీ తర్వాత దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. రేపటికి పూర్తి వివరాలు అందుతాయని తెలిపారు. అకాల వర్షంతో రైతులకు పంట నష్ట పరిహారం అందరికీ అందజేస్తామన్నారు. ఇప్పటి వరకూ 1.50 కోట్ల మందికి దీపం పథకం ద్వారా లబ్ది కలిగిందన్నారు. పాఠశాలలకు 25 కేజీల ఫైన్ క్వాలిటీ రైస్ ఈ ఏడాది నుంచి సరఫరా చేయబోతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడంచారు. రైతులు ఆందోళన చెందొద్దు: అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతుల ఆందోళన చెందవద్దని నాదెండ్ల మనోహర్ తెలిపారు. - మిగతా 2 లో

## స్వాతంత్ర్యం వచ్చాక

# ఆ గ్రామంలో తొలిసారి 10 పాస్



2లో

- 78ఏళ్ల రికార్డ్ బద్దలుకొట్టిన బాలుడు
- ఇప్పటి వరకు గ్రామంలో ఎవరూ పదో తరగతి పాస్ కాలేదు
- 78 ఏళ్ల తర్వాత పగటిపూట పనికి వెళ్లి రాత్రివేళల్లో చదువుకున్న ఓ బాలుడు తొలిసారి పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించాడు

## మొదటిపేజీ తరువాయి

## రాష్ట్రవ్యాప్తంగా కలాం విగ్రహాలు



దేశ వ్యాప్తంగా అబ్దుల్ కలాం పేరు మీద వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో తాను సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 25 చోట్ల 'గ్రేట్ ఇండియన్ స్టాట్యూస్' పేరుతో 20 అడుగుల ఎత్తుతో విగ్రహాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా విజయ్ కలాంను సీఎం చంద్రబాబు అభినందించారు. భారతదేశ క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం అని, రాష్ట్రపతిగా దేశానికి అత్యున్నత సేవలు అందించారని కొనియాడారు. అబ్దుల్ కలాంతో తనకున్న అనుబంధాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## మే 7 నుంచి రేషన్ కార్డు దరఖాస్తుల ప్రారంభం




పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని కలెక్టరేట్?లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ధాన్యం కొనుగోలుపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎదురవుతున్న ఇబ్బందులపై అధికారులతో చర్చించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పశ్చిమగోదావరిలో 7.5 లక్షల టన్నులు ధాన్యం ఉత్పత్తి అంచనా వేయగా, ఇప్పటివరకు 5.5 లక్షల టన్నులు కొనుగోలు చేశామని అన్నారు.రైతులకు రూ.1180 కోట్లు జమ చేశామన్నారు. అదనంగా లక్ష టన్నులు కొనుగోలు చేయడానికి అనుమతించామన్నారు. ఏలూరు జిల్లాలో 3.55 లక్షల టన్నులు పుట్టపర్తి అవుతుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 2.20 లక్షల టన్నులు కొనుగోలు చేసి, రైతులకు రూ.487 కోట్లు జమ చేశామని మంత్రి మనోహర్ తెలిపారు. అదనంగా 50 వేల టన్నులు కొనుగోలుకు అనుమతి మంజూరు చేశామని తెలిపారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోలు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## 2027 మొదటి త్రైమాసికంలో గగన్‌యాన్ మిషన్

**2027 మొదటి త్రైమాసికంలో గగన్‌యాన్ మిషన్ జరగనుంది**

**ఇస్రో చీఫ్ నారాయణన్**



భారతదేశ తొలి మానవ సహిత అంతరిక్ష నౌక- గగన్‌యాన్ ప్రయోగం 2027 మొదటి త్రైమాసికానికి వాయిదా పడింది. ఇది అసలు షెడ్యూల్ కంటే దాదాపు 5 సంవత్సరాలు ఆలస్యం కావడం గమనార్హం. ఎందుకంటే గగన్‌యాన్ కోసం చాలా సంక్లిష్ట టెక్నాలజీలను వాడాల్సి ఉంటుంది."గగన్‌యాన్ ప్రాజెక్ట్ మొదటి అన్?క్రూడ్? మిషన్? ఈ ఏడాది చివర్లో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. దీని తరువాత 2026లో ఇలాంటివే మరో రెండు మిషన్లు జరుగుతాయి" అని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు.'2027 మొదటి త్రైమాసికంలో వ్యోమగాములతో కూడిన గగన్?యాన్ ప్రయోగించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వ్యోమగాములను లో ఎర్త్? ఆర్బిట్‌లోకి పంపే ముందు, హాఫ్-హ్యూమనాయిడ్ రోబోట్- వ్యోమమిత్రను ప్రయోగిస్తాం' అని నారాయణన్ పేర్కొన్నారు.

**వాయిదాల పర్వం**

ప్రధాని నరేంద్ర మోదీ 2018 స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంల గగన్?యాన్ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 2022 నాటికి భారతదేశ తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు.అయితే కొవిడ్ సంక్షోభం రావడంతో వ్యోమగాముల శిక్షణ ఆలస్యమైంది. ఈ మిషన్?కు అవసరమైన కీలక సంకేతిక పరిజానాలను అభివృద్ధి చేయడంలో ఉన్న సంక్లిష్టత కారణంగా ఈ ప్రాజెక్ట్ పనులు ఆలస్యం అవుతూ ఉంది. దీనితో ఈ మిషన్‌ను 2025లో జరపాలని ఇస్రో భావించింది. తరువాత దీనిని 2026కి వాయిదా వేశారు. తాజాగా దీనిని 2027 మొదటి త్రైమాసికానికి వాయిదా వేశారు.

**గగన్‌యాన్ లక్ష్యం ఇదే!**

గగన్?యాన్? మిషన్ కోసం ఇస్రో శాస్త్రవేత్తలు హ్యూమన్-రేటెడ్ లాంచ్ వెహికల్‌ను అభివృద్ధి చేశారు. అలాగే ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్, లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌లను కూడా నిర్మించారు. దీని ద్వారా 400 కి.మీ దూరంలోని లో ఎర్త్ ఆర్బిట్‌లోకి వ్యోమగాములను తీసుకెళ్లి, సురక్షితంగా వెనక్కు తీసుకువస్తారు.ఈ మిషన్ జరిగేటప్పుడు అంతరిక్ష నౌకలోని క్యాబిన్ పీడనం, తేమ, ఉష్ణోగ్రత, గాలి నాణ్యత, వ్యక్తిగత పరిశుభ్రత నిర్వహణ వ్యవస్థలను నిర్వహించడానికి ఈసీఎల్ఎస్ఎస్ సహాయపడుతుంది.

**90 శాతం కంప్లీట్ !**

'గగన్‌యాన్ మిషన్ చాలా సంక్లిష్టమైనది. మేము మొదటిసారి దీనిని అభివృద్ధి చేస్తున్నాం. ఇప్పటికే 90 శాతం పని పూర్తయ్యింది. త్వరలోనే ఫైనల్ ఫేజ్ కంప్లీట్ అవుతుంది' అని నారాయణన్? అన్నారు.భారత్ చేపడుతున్న ఈ గగన్‌యాన్ కనుక విజయవంతం అయితే, రష్యా, అమెరికా, చైనా తర్వాత స్వతంత్రంగా మానవులను అంతరిక్షంలోకి తీసుకెళ్లిన నాల్గో దేశంగా భారత్? నిలుస్తుంది.డిసెంబర్‌లో పీఎస్ఎల్వీ రాకెట్ ద్వారా రెండు ఉపగ్రహాలు ప్రయోగించాం. దీని ద్వారా స్పేస్ డాకింగ్ ప్రయోగాలు విజయవంతం అయ్యాయి. కనుక ఇప్పుడు - 2ని ఇస్రో ప్లాన్ చేస్తోందని వి.నారాయణన్ తెలిపారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనను త్వరలో ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు ఆయన చెప్పారు.ఈ సందర్భంగా గగన్‌యాన్ మిషన్ జీవిత కాలాన్ని పొడిగించే, క్లోజ్డ్‌లూప్ సర్కమ్ నావిగేషన్ ప్రయోగాలను శాస్త్రవేత్తలు ప్రదర్శించారు. అంతరిక్ష పరిశోధనలో భారతదేశాన్ని భాగస్వామిగా నిలబెట్టడం కోసం, మే 7-9 వరకు అంతర్జాతీయ అస్ట్రోనాటికల్ ఫెడరేషన్‌తో పాటు, గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ కాన్ఫరెన్స్‌ను ఇస్రో నిర్వహించనున్నట్లు నారాయణన్ తెలిపారు.

## గాలి జనార్ధన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష

**మొదటిపేజీ తరువాయి**

సీబీఐ కోర్టు దోషిగా తేల్చింది. వీడీ రాజగోపాల్‌కు అవినీతి నిరోధక చట్టం కింద నాలుగేళ్ల జైలుశిక్ష ఖరారు చేసింది. ఏ4 ఓఎంసీ కంపెనీని దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు, రూ.లక్ష, రూ.లక్ష చొప్పున రూ.2 లక్షల జరిమానా విధించింది.నిర్దోషులు: సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా తేల్చింది. 2004-09 మధ్య గనులశాఖ మంత్రిగా సబిత పనిచేశారు. సబితతో పాటు విశ్రాంత ఐఏఎస్ కృపానందంను నిర్దోషిగా తేలుస్తూ సీబీఐ కోర్టు తీర్పు ఇచ్చింది. ఓఎంసీ కేసు విచారణ దశలోనే ఏ5 లింగారెడ్డి మృతి చెందారు. 2022లో ఏ6 శ్రీలక్ష్మిని తెలంగాణ హైకోర్టు కేసు నుంచి డిశ్చార్జి చేసింది.15 ఏళ్ల తర్వాత తుది తీర్పు: ఓబుళాపురం మైనింగ్ కేసులో 15 ఏళ్ల తర్వాత తుది తీర్పు వచ్చింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీలో ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో సీబీఐ కేసు నమోదు చేసింది.ఓఎంసీ కేసులో 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఛార్జిషీట్‌లో గాలి జనార్దన్‌రెడ్డి, గాలి జనార్దన్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వీడీ రాజగోపాల్, కృపానందం, బీవీ శ్రీనివాసరెడ్డి పేర్లు చేర్చింది. మొత్తం 4 అభియోగపత్రాల్లో 9 మందిని నిందితులుగా చేర్చింది.ఓబుళాపురం మైనింగ్ కేసు విచారణను సుప్రీంకోర్టు పర్యవేక్షిస్తూ మే నెలలోగా పూర్తి చేయాలంటూ గడువు విధించడంతో గత నెలలో వాదనలు ముగిసాయి. విచారణ దశలోనే ఏ5 లింగారెడ్డి మృతి చెందారు. 2022లో తెలంగాణ హైకోర్టు ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని కేసు నుంచి డిశ్చార్జి



చేసింది. తాజాగా సీబీఐ కోర్టు సబితా ఇంద్రారెడ్డిని, విశ్రాంత ఐఏఎస్ కృపానందంను నిర్దోషిగా తేల్చింది. మిగిలిన నిందితులకు సంబంధించి సీబీఐ కోర్టు నేడు తీర్పు వెలువరించి, శిక్షలను ఖరారు చేసింది.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా




**మొదటిపేజీ తరువాయి**

ఆర్టీసీ సమ్మెను వాయిదా వేస్తున్నామని, సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతామని వెల్లడించింది. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామని, ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. కారుణ్య నియామకాలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, సింగరేణి మాదిరిగా రెగ్యులర్ ప్రాతిపదికన కారుణ్య నియామకాలు చేపట్టాలని చెప్పామని, విశ్రాంత ఉద్యోగుల బకాయిలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై సుదీర్ఘంగా చర్చించామని అన్నారు."సమ్మె కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించాం. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్టీసీ సమ్మెను వాయిదా వేస్తున్నాం. సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతాం. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరాం. ప్రైవేటు విద్యుత్ బస్సుల గురించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొని ఆర్టీసీకి ఇచ్చేలా చర్యలు చేపడతామన్నారు. వేతన సవరణ గురించి సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై సుదీర్ఘంగా చర్చించాం."తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేయాలని ఇటీవల టీజీఎస్ఆర్టీసీ ఐకాస నేతలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి వరకు చర్చలకు ఆహ్వానం రాకపోతే మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ప్రకటించారు. ఈ క్రమంలోనే సోమవారం భారీ కవాతు సైతం నిర్వహించారు. ఆర్టీసీ కార్మిక సమస్యల పరిష్కారం కోసం మే 7న తెల్లవారుజాము నుంచి సమ్మెకు పిలుపునిచ్చినట్లు ఐకాస చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ వెల్లడించారు.ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్స్ : ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని వారు డిమాండ్? చేశారు. గత 2023లో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేస్తున్నట్లు గెజిట్ ముద్రించిందని తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విలీనం చేస్తామని వారి మేనిఫెస్టోలో పెట్టి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. 17 నెలలు గడుస్తున్నా ఉద్యోగుల విలీనం జరగలేదన్నారు. ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినా నేటికి ఆ హామీ అమలు జరగలేదన్నారు.2017 వేతన సవరణ జరిపినా ఉద్యోగులకు రావలసిన బకాయిలు నేటికీ చెల్లించలేదని, వేతన సవరణ పాక్షికంగానే జరిగిందని, కొత్త అలవెన్సులు అమలులోకి రాలేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫేమ్ పథకం ద్వారా ఆర్టీసీలకు ఎలక్ట్రిక్ బస్సులను అద్దె బస్సులుగా సరఫరా చేస్తోందని దీనివల్ల ఆర్టీసీ ఉనికికి ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులను ఆ పథకం ద్వారా ప్రత్యక్షంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్టీసీకి అందజేయాలని కోరారు. డ్రైవర్లు, కండక్టర్లు చిన్న చిన్న తప్పిదాలకు కూడా ఉద్యోగం పోగొట్టుకోవలసిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికులపై భారం : మహాలక్ష్మి పథకంలో జరుగుతున్న చిన్న చిన్న తప్పిదాలకు అనేకమంది కండక్టర్లు ఉద్యోగాలు పోగొట్టుకున్నారని తెలిపారు. బ్రీత్ ఎనలైజర్ టెస్ట్?లో సాంకేతిక లోపాలున్న పరికరాన్ని పరీక్షలో ఉపయోగిస్తూ డ్రైవర్ల తప్పిదం లేకపోయినా ఉద్యోగాల నుంచి యాజమాన్యం తొలగిస్తోందన్నారు. 2014 నుంచి నేటివరకు సుమారు 17 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారని వారి స్థానంలో కొత్తవారిని నియమించకపోవటం వలన ఇప్పుడున్న కార్మికులపై అత్యధిక పనిభారం పడుతోందన్నారు.

## స్వాతంత్ర్యం వచ్చాక ఆ గ్రామంలో తొలిసారి 10 పాస్

**మొదటిపేజీ తరువాయి**

స్వాతంత్ర్యం వచ్చిన సుమారు 8 దశాబ్దాల తర్వాత తొలిసారిగా ఆ గ్రామంలో పదో తరగతి పాస్? అయ్యాడు ఓ బాలుడు. తొలి ప్రయత్నంలోనే పదో తరగతి పాస్? అయి రికార్డ్ సృష్టించాడు. ఇంతకీ ఆ బాలుడు ఎవరు? అతడి కథేంటి? ఆ గ్రామం ఎక్కడ ఉందో ఇప్పుడు తెలుసుకుందాం.ఉత్తర్‌ప్రదేశ్‌లోని బారాబంకీ జిల్లా కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలోని నిజాంపుర్ గ్రామ జనాభా దాదాపు 200. ఇందులో దళితులే అధికంగా ఉంటారు. అందరూ రోజువారీ పనులతో పాటు వ్యవసాయం చేస్తూ జీవిస్తుంటారు. అయితే ఈ గ్రామంలో కేవలం ఐదో తరగతి వరకు మాత్రమే ఉంది. కానీ, కొద్ది దూరంలోనే ఉన్నత పాఠశాలతో పాటు 2013లో ఇంటర్ కాలేజీ సైతం ప్రారంభమైంది. అయినా సరే ఇక్కడి ప్రజలకు చదువుపై అవగాహన లేకపోవడం వల్ల ఇప్పటి వరకు ఒక్కరూ పదో తరగతి పూర్తి చేయలేదు. కొంత మంది 8-9 తరగతులు వరకు చదివినా ఎవరూ పదో తరగతి పూర్తి చేయలేదు. కానీ తొలిసారిగా ఆ గ్రామానికి చెందిన రామ్?కేవల్ అనే విద్యార్థి? పదో తరగతి పాస్ అయ్యాడు. తొలి ప్రయత్నంలోనే ఉత్తీర్ణుడై, స్వాతంత్ర్యానంతర చరిత్రలో ఈ గ్రామంలో పదో తరగతి పరీక్షల్లో పాసైన మొదటి వ్యక్తిగా రికార్డ్ సృష్టించాడు.ఇప్పటి వరకు గ్రామంలో ఎవరూ పదో



తరగతి పాస్? కాలేదని తెలియగానే, తాను ఉత్తీర్ణత సాధించాలని నిర్ణయించుకున్నట్లు రామ్?కేవల్? చెబుతున్నాడు. పగటిపూట పనికి వెళ్లి రాత్రివేళల్లో చదువుకున్నాని తెలిపాడు. ఒక్కోసారి వివాహాది శుభకార్యాల సందర్భంగా జరిగే ఊరేగింపుల్లో లైట్ పట్టుకొని రోజుకు రూ. 250 నుంచి రూ.300 వరకూ సంపాదించేవాడినని చెప్పాడు. రాత్రి పొద్దుపోయాక ఇంటికి తిరిగి వచ్చినా ప్రతిరోజూ కనీసం రెండు గంటలు చదివేవాణ్ని అని వివరించాడు.




**రామ్ కేవల్‌ను సత్కరించిన ఉపాధ్యాయులు**

రామ్‌కేవల్ తండ్రి జగదీశ్ దినసరి కూలీ కాగా తల్లి ప్రాథమిక పాఠశాలలో వంటమనిషిగా చేస్తుంది. అయితే, ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ శశాంక్ త్రిపాఠీ రామ్‌కేవల్‌ను సత్కరించారు. రామ్‌కేవల్ గ్రామంలోని పిల్లలందరికీ ఆదర్శంగా నిలుస్తాడని అభినందించారు. ఉన్నత చదువుల కోసం ఎలాంటి సాయం కావాలన్నా అందిస్తానని హామీ ఇచ్చారు.

## ఉన్నది ఉన్నట్లు చెబితే తప్పేముంది




**మొదటిపేజీ తరువాయి**

మాత్రం రాదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కి రాజ్యంగం మీద నమ్మకం లేక దొర అనే భావనలో ఉండి ఫామ్ హౌజే పరిపాలనా కేంద్రం అనుకుంటున్నాడని మండిపడ్డారు. బాధ్యతగల ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు ఇవ్వకుండా మాపై అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడు.. ఎన్ని ఇళ్లు ఇచ్చాడు అని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 60 వేల ఉద్యోగాలు, 4 లక్షల ఇళ్లు ఇచ్చామని చెప్పారు. పదేళ్లు పాలించిన మీరు ప్రజల సొమ్మును పలహారం లా పంచుకొని తిన్నారని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి ఇస్తే.. పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలలో కోత పెట్టడం ఇష్టం లేక ఆవేదనతో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను అవహేళన చేయడం ముర?త్వం అని అన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి గురించి ఉన్నది ఉన్నట్లు చెబితే తప్పేమందని, ప్రభుత్వం బాధను పేదలతో పంచుకోవడం తప్పేలా అవుతుందని సీతక్క అన్నారు.

## కుల ఆధారిత రిజర్వేషన్లు రైలు బోగీల్లాంటివి - సుప్రీంకోర్టు

**రిజర్వేషన్లు రైలు బోగీల్లాంటివి**

**లోపలి వ్యక్తులు ఇతరులను లోనికి రానివ్వరు**

**సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

భారతదేశంలో అమలవుతున్న రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలో కుల ఆధారిత రిజర్వేషన్లు రైలు బోగీల్లాంటివని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఆ కంపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించిన వ్యక్తులు ఇతరులను లోపలికి రానివ్వరని పేర్కొంది.మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీ రిజర్వేషన్లపై విచారణలో భాగంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో చివరి సారిగా 2016-17లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ఓబీసీ కోటా విషయంలో జరుగుతోన్న న్యాయపోరాటంలో ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగుతోంది. ఓబీసీలకు 27 శాతం కోటాను అమలు చేయడం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌ను 2021లో సుప్రీంకోర్టు కొట్టివేసింది.ఓబీసీలకు సంబంధించిన డేటా ఉన్నప్పటికీ, దానిని ప్రభుత్వం ఉపయోగించడం లేదని తాజాగా పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన అధికారుల ద్వారా స్థానిక సంస్థలను ఏకపక్షంగా నడుపుతోందని ఆరోపించారు. ఈ క్రమంలోనే భారత్?లో అమలవుతున్న రిజర్వేషన్లు రైలు కంపార్ట్‌మెంట్ల మాదిరిగా మారాయని జస్టిస్? సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. అందులోకి ప్రవేశించిన వ్యక్తులు ఇతరులను లోపలికి రానివ్వరని అన్నారు. అయితే ప్రభుత్వాలు మరిన్ని వెనకబడిన తరగతులను గుర్తించాలని ఆయన అన్నారు. దేశంలో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వ్యక్తులు ఉన్నారని, వారు రిజర్వేషన్ ప్రయోజనం ఎందుకు పొందకూడదని ఆయన ప్రశ్నించారు. నాలుగు వారాల్లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని మహారాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్ట్? ద్విసభ్య ధర్మాసనం ఆదేశించింది.కాంగ్రెస్ పార్టీ దేశంలో కుల గణన జరగాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తోంది. అంటోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇప్పటికే ఆ ప్రక్రియను ప్రారంభించింది కూడా. దీనితో బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వం కూడా కుల గణన పట్ల సుముఖత వ్యక్తం చేసింది.

# ఆదివాసీలకు విద్య ఉపాధి అవకాశాలు కల్పించాలి



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపం ఆవరణంలో ఆదివాసి సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం నర్సంపేట పట్టణ కమిటీ మరియు ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో "5వ షెడ్యూల్డ్ ప్రాంతాల హక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది."ఈ సమావేశానికి నర్సంపేట ఆదివాసి సంక్షేమ సాంస్కృతిక సంఘం అధ్యక్షులు శ్రీ సువర్ణపాక పాపారావు అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా ప్రొఫెసర్ డాక్టర్ ఈసం నారాయణ కాకతీయ యూనివర్సిటీ పాల్గొని ఆదివాసి విద్య ఉపాధి అవకాశాల గురించి ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసీల ప్రత్యేక చట్టాలను ఎత్తివేయడానికి కుట్రలు జరుగుతున్నాయని కనుక ఆదివాసీలు ఐకమత్యంతో ఉండి ఐదవ షెడ్యూల్ ప్రాంతాల హక్కులను కాపాడుకొనుటకు ఐక్య ఉద్యమాలను కొనసాగించాలని అన్నారు. మరియు ఆపరేషన్ కగార్ ను నిలుపుదల చేసి మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేయడం జరిగింది. వాసం ఆనంద్ కుమార్ అడ్వకేట్ మాట్లాడుతూ నూతనంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం మరియు ఏజెన్సీ ప్రాంత చట్టాల పైన మాట్లాడుతూ భూ భారతిలో అదనంగా పోడు భూములకు అటవీ హక్కు పత్రాలకు స్థానం కల్పించాలని, ఫారెస్ట్ రెవిన్యూ శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాల్సిందిగా డిమాండ్ చేయడం జరిగింది. 1/70 చట్టానికి భంగం కలగకుండా పటిష్టంగా భూ భారతినీ ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో అమలు చేయాలని తెలియజేయడం జరిగింది. మరియు ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరులకు భూములపై ఎటువంటి హక్కులు ఉండవని తెలియజేయడం జరిగింది. అరెం పాపారావు అడ్వకేట్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఉన్నటువంటి కేసులను సవివరంగా వివరిస్తూ లంబాడాలు ఎస్టీలు కాదని వారిని ఎప్పుడూ కూడా ఎస్టీ జాబితాలో చేర్చలేదని, వారు ఇప్పటికీ కూడా బీసీ ఏ లిస్టులో కొనసాగుతున్నారు కనుక దొడ్డి దారిన ఎస్టీ ఫలాలను అనుభవిస్తున్న లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు ప్రతి ఒక్క ఆదివాసి విశ్రమించకూడదని త్వరలోనే ఈ విషయమై సుప్రీంకోర్టు నుండి జడ్జిమెంట్ వస్తుందని కనుక ఆదివాసీలు అప్రమత్తంగా ఉండాలని, మన చట్టాలను పరిరక్షించుకొనుటకు అధికారులను ప్రశ్నించాల్సిన అవసరం ఉందని అలా ప్రశ్నించినప్పుడే మన హక్కులు చట్టాలు కాపాడబడతాయని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పిసా చట్టం దాని యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అది రూపొందించిన ఉద్దేశాన్ని తెలియజేస్తూ ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో పాలన మొత్తం పీసా చట్టం ఆధ్వర్యంలో జరగాలని ప్రభుత్వాలకు ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఎటువంటి పాలనాపరమైన హక్కులు లేవని తెలియజేయడం జరిగింది. తదుపరి ఏబిసిడి వర్గీకరణ పూర్తిస్థాయిలో వివరిస్తూ అందులోద్ది వివరాలు వివరించారు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆదివాసి(గిరిజన )ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ తెల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్టీలలో వర్గీకరణను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం రాష్ట్ర మొత్తము ఉద్యమాలను నిర్వహిస్తూ, సుప్రీంకోర్టులో న్యాయపరంగా పోరాడుతామని తెలియజేయడం జరిగింది.ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గెడం జనార్ధన్ మాట్లాడుతూ ఒకవేళ ఎస్టీలలో వర్గీకరణ చేయదలిస్తే లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించిన తర్వాతనే మిగతా షెడ్యూల్డ్ తెగలను వర్గీకరించాలని ఆయన డిమాండ్ చేయడం జరిగింది.మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ వట్టం సాయిలు మాట్లాడుతూ ఉద్యోగస్తులు మన ఏజెన్సీ ప్రాంతాల్లో గూడాలను తిరుగుతూ ఆదివాసులకు ఆదివాసి హక్కులు చట్టాలను గురించి అవగాహన కల్పిస్తూ వాటిని పరిరక్షించుకునే విధానాన్ని తెలియజేస్తూ చైతన్యపరచాల్సిందిగా ఆదివాసి ఉద్యోగులను విద్యావంతులను విద్యార్థులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఈక నర్సయ్య మహబూబాబాద్ ప్రధాన కార్యదర్శి శ్రీ కాక నర్సయ్య అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ కోట్నాక ప్రవీణ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీ ఈసాల కృష్ణయ్య అదిలాబాద్ జిల్లా %ూజుఔజూ% ప్రధాన కార్యదర్శి. ములుగు జిల్లా కన్వీనర్ శ్రీ కొట్టెం వెంకటేశ్వర్లు తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సిద్దబోయిన లక్ష్మీనారాయణ తుడుం దెబ్బ రాష్ట్ర బాధ్యులు శ్రీ ఈసం సుధాకర్ ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు శ్రీ దాట్ల నాగేశ్వరరావు ఆదివాసి రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ గుమ్మడి లక్ష్మీనారాయణ నర్సంపేట కమిటీ ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ ఎల్లయ్య రిటైర్డ్ పీజీ హెడ్ మాస్టర్ గట్టి పాపయ్య రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ కొన్ని సమ్మయ్య మరియు నర్సంపేట పట్టణంలో ఉంటున్న ఎనిమిది ఆవాస ప్రాంతాల దొర పటేళ్లు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఉన్నటువంటి ఆదివాసి ఉద్యోగులు మరియు నర్సంపేట పట్టణంలో నివాసం ఉంటున్న ఉద్యోగస్తులు హాజరు కావడం జరిగింది.

# పట్టేడు కోయ గిరిజన సంస్కృతి సంప్రదాయాలు- అధ్యయనంపై సాహిత్య పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయం: మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు తెలంగాణ సేన :** సమాజంలో రోజు రోజుకు మరుగున పడుతున్న ఆదివాసీ తెగలపై పట్టెడ కోయ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు- అధ్యయనం అనే అంశంపై ఆదివాసి ఆడబిడ్డ కుంజా వరలక్ష్మి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఎంఫిల్ పరిశోధన ఆధారంగా రూపొందించిన పుస్తకాన్ని తెలంగాణ పంచాయతీ రాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా మంగళవారం హైదరాబాద్ ప్రజా భవన్ లో ఆవిష్కరించడం జరిగినది. అనంతరం మాట్లాడుతూ ఆదిమ కాలం నాటి ఆదివాసి తెగలు కాలక్రమమైన మరుగున పడుతున్న తరుణంలో ఆదివాసి ఆణిముత్యం కుంజా వరలక్ష్మి ఈశ్వరగూడెం కొత్తగూడ మండలం మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో తెలుగు విభాగంలో గోల్డ్ మెడల్ సాధించటం స్త్రీ లోకానికి ఆదర్శనీయం. ఈమె ఎంతో కష్టపడి, అనేక ఓడిదుడుకులను ఎదుర్కొని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన జ్ఞానపీఠంలో ప్రాజెక్టు ఫెలో గా ఆచార్య బట్టు రమేష్ పర్యవేక్షణలో పట్టెడ కోయ గిరిజన సాంస్కృతి సాంప్రదాయలు- అధ్యయనం అనే అంశంపై సమగ్ర సాహిత్యం గ్రంథాన్ని రూపొందించడం అభినందనీయం. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే సామెత ఆదివాసి ఆడబిడ్డ కుంజా వరలక్ష్మి పట్టుదల కృషికి నిదర్శనం అని అన్నారు. అంతరించిపోతున్న ఆదిమ తెగల చరిత్రకు జీవం పోసి సజీవంగా నిలిపేందుకు తాను చేపట్టిన పరిశోధన అధ్యయన గ్రంథంగా భావితరాలకు అందించి బాసటగా నిలిచారని అన్నారు. పూర్వకోయ తెగల చరిత్ర ఎంతో విశిష్టత మైనది. అంతటి గొప్ప సంస్కృతి సాంప్రదాయాలు కలిగిన ఆదివాసీ తెగలు ఒకటి పట్టేడ కోయ పూర్వ చరిత్రను వెలికి తీసి జానపద సాహిత్యానికి మూలం తాను రచించిన పుస్తకం ద్వారా ఈ సమాజానికి పరిచయం చేశారని అన్నారు. నాటి కోయ తెగల చరిత్రని నేటి సమాజం అనుసరిస్తూ సంస్కృతి, సాంప్రదాయాలు కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. కోయ తెగల జీవన విధానం సంస్కృతి, సాంప్రదాయాలు సాహిత్యంపై భవిష్యత్తులో విస్తృతంగా అధ్యయనం చేపట్టి భావితరాలకు మౌఖిక సాహిత్యాన్ని అందించవలసిన అవసరం నేటితరం విజ్ఞులైన ఆదివాసి సమాజంపై ఉందని తెలియజేశారు. అనంతరం ఎంఫిల్ పరిశోధన పర్యవేక్షకుడు తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్య బట్టు రమేష్ మాట్లాడుతూ ఆదిమ తెగలైన ఆదివాసులపై విస్తృతంగా పరిశోధనలు చేసి వారి యొక్క పూర్వ చరిత్ర ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు, సంగీత కళలను సాహిత్య రూపంలో తీసుకురావడం కోసం తెలుగు విశ్వవిద్యాలయం అన్ని విధాల సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. అనంతరం చందా లింగయ్య దొర మాజీ ఎమ్మెల్యే మరియు జిల్లా పరిషత్ చైర్మన్, ఆదివాసి జేఏసీ జాతీయ కన్వీనర్ మాట్లాడుతూ... ఆదివాసీ తెగలు పూర్వకాలంలోనే పని విభజన, సమిష్టి జీవన విధానాన్ని సమాజానికి పరిచయం చేశారని గుర్తు చేశారు. నేడు విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న యువత ఆదివాసీ తెగల యొక్క పూర్వ చరిత్ర, అధ్యయనం చేసి సాహిత్య రూపంలో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నందుకు అభినందించే. భవిష్యత్తు కాలంలో పట్టేడ కోయతో పాటు 9 తెగల ఆదివాసి ప్రజల స్థితిగతులపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి భావితరాలకు సాహిత్యాన్ని అందించవలసిన బాధ్యత విశ్వవిద్యాలయాల్లో ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి ఆడబిడ్డ కుటుంబం, చదువు సమతుల్యంగా భావించి తెలుగు విశ్వవిద్యాలయంలో వికసించిన విద్యా కుసుమ. దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ ఆదివాసీ సమాజాన్ని సంస్కృతినీ ప్రతిబింబించే గ్రంథంగా అన్నారు. ఈ గ్రంథంతో వరలక్ష్మి ఆగిపోకుంట భవిష్యత్లో ఆదివాసీ సంస్కృతి పై అనేక గ్రంథాలు తీసుకురావాలని చూపించాడు. కుంజా వరలక్ష్మి, వజ్జా నర్సింగరావులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్రం భుజంగరావు, ఆత్రం సగుణ, వెంకటేష్, నిజాం కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ఆప్కా నాగేశ్వరరావు, రచయిత సామాజిక విశ్లేషకులు శోభ రమేష్, తెలుగు విశ్వవిద్యాలయం సూపరిటెండెంట్ గట్టుపల్లి రాంబాబు, ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్, వట్టం ఉపేందర్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు,సాగబోయిన పాపారావు, అరేం అరుణ్ కుమార్, లా స్టూడెంట్స్ సోందే అన్సార్, సోలం అనిరుత్ ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ ఆదివాసీ సంఘాలు, ఉపాధ్యాయ మేధావులు తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ తో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించండి

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలు విచారకరం సి సి జి జి ఓ జాతీయ చైర్మన్ వి కృష్ణమోహన్

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 6 :** ఉద్యోగుల పట్ల సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు విచారకరమని, తెలంగాణ ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్, పెన్షనర్స్ జేఏసీతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశాన్ని తక్షణమే నిర్వహించాలని సీసీజీజీఓఓ జాతీయ చైర్మన్ వి. కృష్ణ మోహన్ ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో కోరారు.ఉద్యోగులు బోనస్ లు అడగడం లేదని , సంక్షేమ పథకాలను ఆపి జీతాలను పెంచాలని కోరడం లేదని తెలిపారు. తమకు రావాల్సిన డీఏలు ప్రకటించాలనీ, తాము దాచుకున్న జీపీఎఫ్ సొమ్మును అవసరానికి ఇవ్వాలంటున్నారని పేర్కొన్నారు.ఉద్యోగ విరమణ పొందిన వారికి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్ల కోసం 14 నెలలుగా ఎదురుచూస్తున్నారని వివరించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేస్తామంటూ చెప్పి ఇప్పుడు మాట మార్చి ప్రజల్లో ఉద్యోగులను పలుచన చేయడం విచారకరమని తెలిపారు. సీఎం హోదాలో ఉండి చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలి తప్ప కుటుంబం అంటూనే ఉద్యోగులను బజారున పడేయటం సమంజసం కాదని సూచించారు. గతేడాది అక్టోబర్ 24న జేఏసీ ప్రతినిధులతో సమావేశమైన సీఎం ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం నియమిస్తామనీ, ఆర్థిక పరమైన వాటిని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆర్నెల్లు గడుస్తున్నా మంత్రివర్గ ఉపసంఘం సమావేశం కాలేదని తెలిపారు. జేఏసీ ఇచ్చిన 57 డిమాండ్లలో 45 ఆర్థికేతర లేదా స్వల్ప ఆర్థిక భారం కలిగినవే ఉన్నాయని వివరించారు. ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే వెంటనే మంత్రివర్గ ఉపసంఘం లేదా సీఎం జేఏసీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం పట్ల ఉద్యోగుల్లో విశ్వాసం నిలుపుకోవాలని వి. కృష్ణ మోహన్ కోరారు.

## అందాల పోటీలతో ఖజానా నింపుకోవడమా ముఖ్యమంత్రి



**భువనగిరి, తెలంగాణ సేన :** మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తున్న ప్రపంచ అందాల పోటీలను అడ్డుకోవాలని, వాటిని నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టాలని ప్రగతిశీల యువజన సంఘం పి.వై. ఎల్. పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ ప్రజలకు పిలుపునిచ్చారు.పోచంపల్లి పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శివ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మే 7న నిర్వహించబోతున్న అందాల పోటీలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేవని, మహిళా అందాలతో రాష్ట్ర ఖజానా నిండుతుంది అని చెప్పడం ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి చెల్లిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ఖజానా రాష్ట్ర సంపద అంటూ, మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాదును వేదిక చేస్తున్నారని, ఇది దేశ మహిళలంతా వ్యతిరేకించాల్సిన విషయం అని, మహిళలను అంగడి సరుకులుగా, ఆట వస్తువులుగా చూస్తున్న పిత్ర సౌమ్య భావజాలంలో భాగమే ఈ అందాల పోటీలని, అలాంటి పోటీలను తిరుగుబాటుకు వేదికైన తెలంగాణ సమాజంలో నిర్వహించడం దారుణమని ఈ పోటీలను ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వమని శివ హెచ్చరించారు.

## రేణికుంటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన బీర్ల అయిలయ్య , వివేక్ వెంకటస్వామి

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,మే 6 :** రాజపేట మండలం రేణిగుంట గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ బీర్ల ఐలయ్య తో కలిసి ,చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆవిష్కరించారు.



## కామారెడ్డి జిల్లా వినియోగదారుల ఫోరం నూతన కమిటీ




**కామారెడ్డి, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ కామారెడ్డి జిల్లా వినియోగదారుల ఫోరం జిల్లా కమిటీ నియమకం చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కుసుమ రమేష్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా కుంట నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉప్పునూతల రమేష్ గౌడ్, జిల్లా కార్యదర్శిగా బొల్లి రాజు ని జిల్లా జాయింట్ సెక్రటరీగా బాబు గౌడ్ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం స్టేట్ జాయింట్ సెక్రెటరీ రాజేష్ కన్నా పాల్గొని జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ కన్నా మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో తెలంగాణ కన్స్యూమర్ పోరం సంబంధించినటువంటి కార్యక్రమాలను వినియోగదారుల సభ్యులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. జిల్లా కమిటీ సభ్యులను నియమించినటువంటి రాష్ట్ర అధ్యక్షులు అంబు రాథోడ్ గారు నేషనల్ కన్వీనర్ సింపుల్ రాథోడ్ కి జిల్లా అధ్యక్షులు జిల్లా కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులకు ఇచ్చినటువంటి బాధ్యతలను సక్రమంగా నిర్వహించి వినియోగదారుల సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినియోగదారులకు తగిన న్యాయం చేసేలా కృషి చేస్తామని కామారెడ్డి జిల్లా సభ్యులు తెలియజేశారు.

# ఈ కార్యాలయం ఏ జిల్లాలో ఉందో?

## విద్యుత్ శాఖ బోర్డుపై మండలం పేరు ఉండి మాయమైన జిల్లా పేరు
## బోర్డుపై జిల్లా పేరు వేయొద్దని ఏమైనా నిబంధనలు ఉన్నాయేమో మరి!
## అర్థం కాని విద్యుత్ శాఖ ఏఈ సిబ్బంది తీరు




**ముధోల్ : మే06( తెలంగాణ సేన న్యూస్) :** ముధోల్ :మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం సబ్ స్టేషన్ ముందర ఏర్పాటు చేసిన బోర్డులో కార్యాలయం ఏ మండలంలో ఉందో రాశారు.ఐతే అదే కార్యాలయం బోర్డులో జిల్లా పేరు ఉన్న చోట ఖాళీగా వదిలి పెట్టి నీలం రంగులో ఉన్న బోర్డులో జిల్లా పేరు వద్ద ఏమి రాయక తెల్లటి పెయింట్ వేశారు. ఈ తెల్లటి పెయింట్ వేసిన చోట గతంలో అదిలాబాద్ జిల్లా పేరు ఉండే.ఐతే జిల్లాల విభజన జరిగి 9నుండి 10 సంవత్సరాలైనా నిర్లక్ష్యంతో బోర్డులో పాతజిల్లా పేరు కొనసాగిస్తున్నారని పత్రికల్లో ప్రచురించగా స్పందించిన సిబ్బంది పూర్తిగా కాకుండా సగం సరిదిద్ది మరికొంత పని అయినా జిల్లా పేరు రాయకుండా అలానే వదిలేశారు.కార్యాలయ బోర్డులో సరి చేయాలని ఎన్నోసార్లు పత్రికల్లో ప్రచురించిన స్పందించకపోవడం సిబ్బంది అహంకార ధోరణా మరి నిర్లక్ష్యమా.దీంతో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కార్యాలయంలో ముఖ్యాధికారైన ఏఈ తీరే అర్థమవ్వడం లేదని పలువురు ఆలోచనలో పడ్డారు.ఇప్పుడైనా స్పందించి వారు చేసే కార్యాలయం బోర్డుకు స్పష్టంగా ఉండి ప్రజలకు తెలిసేలా విధులు నిర్వర్తించాలి.

# దక్షిణ కారిడార్ ప్రారంభించక పోతే పెరగనున్న ఖర్చులు

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కారి కి విన్నవించిన మంత్రి కోమటిరెడ్డి



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మే 6 :** త్రిబుల్ ఆర్ దక్షిణ కారిడార్ నిర్మాణం పనులు ప్రారంభించక పోతే ,భూ సేకరణ, సివిల్ పనుల ఖర్చులు ఎన్నో రెట్లు పెరిగే అవకాశం ఉంది అని ,కేంద్ర జాతీయ రోడ్లు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ,రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విన్నవించారు.తెలంగాణ అభివృద్ధి కోసం దేశంలోని అన్ని ప్రధాన నగరాలతో రహదారుల అనుసంధానం చేయాలని, తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడ గలవని, ఆ దిశగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది తెలిపారు.త్రిబుల్ ఆర్ ఉత్తర కారిడార్ తో పాటు దక్షిణ కారిడార్ నిర్మాణం ప్రారంభించక పోతే భూసేకరణ, సివిల్ పనుల ఖర్చులు ఎన్నో రెట్లు పెరిగే అవకాశం ఉంది అన్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు విషయంలో, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.దక్షిణ కారిడార్ కు కూడా వీలైనంత త్వరగా భూసేకరణ ప్రారంభించాలి అని,రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగాన్ని కూడా ఏకకాలంలో పూర్తి చేయాలని కోరుతున్నాను.

# మత్స్యకారుల తో కలిసి కలిసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సూచన మేరకు ఈ రోజు మత్స్యకారులతో కలిసి వరంగల్ కలిసి వినతి పత్రాన్ని అందించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా ఖానాపూర్ మండలానికి చెందిన పాకాల సరస్సులో 12 గ్రామాలకు సంబంధించిన దాదాపు 200 కుటుంబాలు తమ కులవృత్తిగా చేపలను పట్టుకొని జీవన ఉపాధి పొందుతున్నారని, గత 10రోజుల క్రితం పాకాల సరస్సులో చేపలను పడుతున్న మత్స్యకారుల వలలను స్థానిక %ణఖీ% వరంగల్ ఆదేశాల మేరకు వలలను ఫారెస్ట్ అధికారులు పట్టుకోవడం జరిగిందని, చేపలను పట్టే వలలను పట్టుకపోవడం వలన మత్స్యకారులు వారి ఉపాధిని కోల్పోవడం జరుగుతుందని విషయాన్ని %ణఖీ% కి వివరించడం జరిగిందన్నారు, గతంలో మాదిరిగానే వారికి కేటాయించిన హద్దుల ప్రకారం వలలు వేసి చేపలు పట్టుకొని అవకాశాన్ని కల్పించాలని కోవడం జరిగిందని సానుకూలంగా స్పందించిన వరంగల్ మత్స్యకారులకు గతంలో మాదిరిగాని చేపలను పట్టుకొనే అవకాశాన్ని కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమంలోప్ శ్రీను, అల్లోరు, లక్ష్మినారాయణ, రమేష్, రాజేందర్, వెంకన్న, రమేష్, రాజు, యాకన్న, రవి, మల్సూర్, శ్యాంరాజ్, శేఖర్, వెంకటేష్, జితేందర్, వెంకన్న, రాజయ్య, కార్తీక్, బిక్షపతి, సారంగం, సారంగం, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కారిడార్ ప్రారంభించక పోతే పెరగనున్న ఖర్చులు

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కారి కి విన్నవించిన మంత్రి కోమటిరెడ్డి



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మే 6 :** త్రిబుల్ ఆర్ దక్షిణ కారిడార్ నిర్మాణం పనులు ప్రారంభించక పోతే ,భూ సేకరణ, సివిల్ పనుల ఖర్చులు ఎన్నో రెట్లు పెరిగే అవకాశం ఉంది అని ,కేంద్ర జాతీయ రోడ్లు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ,రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విన్నవించారు.తెలంగాణ అభివృద్ధి కోసం దేశంలోని అన్ని ప్రధాన నగరాలతో రహదారుల అనుసంధానం చేయాలని, తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడ గలవని, ఆ దిశగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది తెలిపారు.త్రిబుల్ ఆర్ ఉత్తర కారిడార్ తో పాటు దక్షిణ కారిడార్ నిర్మాణం ప్రారంభించక పోతే భూసేకరణ, సివిల్ పనుల ఖర్చులు ఎన్నో రెట్లు పెరిగే అవకాశం ఉంది అన్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు విషయంలో, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.దక్షిణ కారిడార్ కు కూడా వీలైనంత త్వరగా భూసేకరణ ప్రారంభించాలి అని,రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగాన్ని కూడా ఏకకాలంలో పూర్తి చేయాలని కోరుతున్నాను.

# జయలక్ష్మి సెంటర్ కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి

## పబ్లిక్ టాయిలెట్ తో పాటు కల్వర్టు పునర్ నిర్మాణం



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట పట్టణంలోని జయలక్ష్మి సెంటర్లోని వరమ్మతోట, 15వ డివిజన్,16వ డివిజన్ నాలుగో డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న కల్వర్టు, మురికినీటి సమస్యను పరిష్కరించేందుకు జయలక్ష్మి సెంటర్లోని కూడలి వద్ద గల కల్వర్టును, డ్రైనేజీ ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వం రౌతు కట్టుతో నిర్మించిన డ్రైనేజీ కల్వర్టులు శిథిలమైన తర్వాత నిర్మించిన కల్వర్టు హై లెవెల్ లో నిర్మించడం ద్వారా ఈ ప్రాంత ప్రజల ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయని తక్షణమే ఈ కల్వర్టు డ్రైనేజీని శిథిలం చేసి జూన్ 10 లోపు పునర్నిర్మాణం చేయాలని మున్సిపాలిటీ అధికారులను ఇంజనీర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు తాళ్ల పెల్లి శ్రీలత ఇంటి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏ.ఈ రాజేష్ కుమార్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ బీసీ సెల్ అధ్యక్షులు ఓర్సు తిరుపతి మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి 16 డివిజన్ ఇంచార్జి బాణాల శ్రీనివాస్ పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్ ఎన్ ఎస్ సి ఐ ప్రెసిడెంట్ కటారి ఉత్తమ్ కుమార్ 15 డివిజన్ యూత్ లీడర్ ఉప్పుల రాజేష్ , చింతల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మనసు.. కవిత్వం



కట్టుబాట్లను వదిలేసినప్పుడు సంతోషంగా ఉన్నా, తర్వాత సమాజం నుంచి వచ్చే విమర్శల వల్ల దుఃఖమూ కలుగుతుంది. మనసు ఒక్కోసారి ఆకాశంలో విహరిస్తున్నట్టుగా, ఒక్కోసారి దుఃఖపడుతూ, ఒక్కోసారి నిస్తేజంగానూ, నిరుత్సాహంగానూ ఉంటుంది. మన మనసు ఎలా ఉంటే, ఆ భావం ముఖంలో ప్రతిఫలిస్తూ ఉంటుంది. ఒక మనిషి చెడ్డవాడా, మంచివాడా అనే నిర్ణయం మనసును బట్టే ఉంటుంది. అందుకే, ఎందరో వాగ్గేయకారులు, గేయ రచయితలు ఎంతో అనుభవంతో, మనసును సంబోధిస్తూ రచనలు చేశారు. భారతీయ సంగీతంలో, వివిధ సాహిత్య రీతుల్లో మనసును సంబోధిస్తూ అనేక రచనలు చోటుచేసుకున్నాయి. మనసుకు ఒక రూపం అంటూ లేదు. కానీ, మన ఇంద్రియాలకు మాత్రం అధికారి మనస్సే. మనం ఏ పనిచేసినా, అది మనసుతో ముడిపడి ఉంటుంది. మనిషి పురోగతికి, తిరోగతికీ మనసే కారణం. అందుకే అది స్వేచ్ఛగా తిరగాలని, కట్టుబాట్లను వదిలేయాలని చూస్తుంది. మనసు, దాని స్వరూప స్వభావాలు, జీవితంలో ఎదురయ్యే వివిధ సందర్భాల్లో మనసు తీరుతెన్నులు ఎలా ఉంటాయో అనుభవపూర్వక రచనల సాహిత్యాలను పరిశీలించి తెలుసుకుం దాం. భారతీయ సంగీతంలో మనసును సంబోధిస్తూ వెలువడిన వివిధ రీతులైన శాస్త్రీయ, భక్తి, లలిత, జానపద, చలనచిత్ర సంగీతాలు ఎలా ఉన్నాయో, ఆయా రచనల భావం, ఆ రచనల్లో గల సాహిత్య విలువలను ఒకసారి సింహావలోకనం చేద్దాం.

### మొదటగా శాస్త్రీయ సంగీతం...

సామవేద జనితమైన శాస్త్రీయ సంగీతం హిందుస్తా నీ, కర్ణాటక సంగీత బాణీలుగా ఉన్నది. వీటిలో కర్ణాటక సంగీతం, మన దక్షిణ భారతానికి చెందిన ది. ఈ సంగీత రీతిలో మనసు మీద రచనలు ఎక్కువగా తెలుగులో తర్వాత సంస్కృతం, హిందీ, తమి ళం, కన్నడం వంటి ప్రాంతీయ భాషల్లో వచ్చాయి. 18వ శతాబ్దానికి చెందిన వాగ్గేయకారులైన త్యాగ య్య, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు కర్ణాటక సం గీతానికి త్రిమూర్తులు. వీరికృతులు, కీర్తనలు, రచనలు, నేటి శాస్త్రీయ సంగీతం అనేంతగా సంగీత ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. ఈ ముగ్గురిలో త్యాగరాజ స్వామి రచనలు అప్పటి సామాజిక పరిస్థితులకు దగ్గరగా ఉం డటం వల్ల విశేష ఆదరణ పొందాయి. త్యాగరాజు రామభక్తుడు. వూంఛవృత్తి చేస్తూ జీవనం గడిపేవాడు. ఐహిక సుఖములను వదిలి రాముని పరబ్రహ్మగా భావించి నాదోపాసన ద్వారా తరించాడు. ఆయన కృతులలో మనసును సంబోధిస్తూ, మనసుకు వివిధ విషయాల గురించి బోధిస్తూ సాగే రచనలుఎక్కువగా ఉన్నాయి. 'మనసా ఎటులోర్తునే, నా మనవిని చేకొనవే/ దినకరకుల భూషణుని' అంటూ మనసును చెడు స్నేహాలు చేయకుండా, తరింపజేసే మార్గం తెలుపమంటూ వేడుకుంటున్నట్టుగా సాగుతుందీ పాట. 'అలాగే, ఉండేది రాముడొకడు/ ఊరక చెడిపోకే మనసా/ ధర్మాత్ముడు, సర్వసముడు క్షేమకరుడు త్యాగరాజ చిత్తహితుడు/ జగము నిండి' అనే ఈ కీర్తనలో సగుణ రూపుడైన రాముడికి, నిర్గుణమైన పరబ్రహ్మ తత్వాన్ని ఆపాదించి మనసుకు బోధించడం కనపడుతుంది. ఈ కీర్తన 28వ మేళకర్త హరి కాంభోజి రాగంలో ఉన్నది. ఈ రచనలు శాస్త్రీయ సంగీతంలో మచ్చు తునకలు.

### భక్తి సంగీతంలో..

మన భారతీయ జీవనశైలిలో దేవునిపై భక్తి చాలా ఉంటుంది. అయితే, మనిషి ఏ మార్గంలో నడవాలన్నా దానికి మనసు సహకరించాల్సిందే. చిన్నప్పటి నుంచి రామభక్తుడైన త్యాగయ్య 'మనసు స్వాధీనమైన/ ఆ ఘనునికి/ మరి మంత్రతంత్రములేల?' అన్నాడు. అంటే, మనసు సహకారం మనిషికి ఎంత ప్రధానమైనదో దీని ద్వారా తెలుస్తున్నది.

### రామదాసు కీర్తనల్లో!

తెలుగునాట భజనల్లో తప్పకుండా వినవచ్చేవి రామదాసు కీర్తనలు. కంచర్ల గోపన్న తన భక్తి రచనల ద్వారా భక్త రామదాసుగా పేరుగాంచారు. అయితే రామదాసు తన మనసుకు, కేవలం రామునిపై భక్తి, వైరాగ్యాలనే కాకుండా, సామాజిక బాధ్యతను కూడా బోధించాడు. 'శ్రీరాముల దివ్య నామ స్మరణ చేయుచున్న చాలు ఘోరమైన తపములను / కోరనేటికే మనసా భాగవతుల పాదజలము/ పైన చల్లుకొన్న చాలు భగీరథికి పోయ్యేననే భ్రాంతి ఏటికే ' అంటూ ఒక చరణంలో, మరో చరణంలో సామాజిక బాధ్యతగా%౩% 'పరుల హింస చేయకున్న /పరమ ధర్మమంతె చాలు/ పరుల రక్షింతునని/పల్క నేటికే దొరకాని పరుల ధనముల దోచక ఉండితె చాలు గురుతుగాను గోపురము, కట్టనేటికే మనసా' అంటూ ఘోరమైన తపస్సులు చేయవలసిన అవసరం లేదని, మహాభక్తుల పాద జలము చాలు, గంగానది వద్దకు వెళ్లనవసరం లేదనీ చాలా చక్కగా చెప్పారు. అలాగే పరాయివాళ్ల ధనం మీద ఆశపడి వాటిని దోచి పేరు రావడానికి గుడి గోపురాలు కట్టించినా నిష్ఫలమని సామాజికపరంగా అందరికీ కనువిప్పు కలిగించే విధంగా కీర్తనలు చేశారు. మనసుకీ, మనిషికీ మార్గనిర్దేశనం చేయగల ఈ కీర్తన, సాహిత్యపరంగా రామదాసుచే కావించబడిన ఒక గొప్ప మానస సంబోధన.

### లలిత సంగీతం...

గ్రామ ఫోన్ రికార్డులు, రేడియోల ద్వారా జనంలోకి చేరిన సంగీత రీతి లలిత సంగీతం. శాస్త్రీయ సంగీతానికి భిన్నంగా నూతనంగా ఉండే ఈ లలితగీతాలు సంగీతం, ప్రకృతి, ప్రేమా, భక్తి వైరాగ్యం దాకా స్పృశించని అంశం లేదు. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది. లలిత సంగీత లక్షణాన్ని బాలాంతరపు రజనీకాంతరావు ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర రెండవ భాగంలో చెప్పారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, దాశరథి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, బసవరాజు అప్పారావు, నండూరి వెం కట సుబ్బారావు, బాపిరాజు, బాలాంతపు రజనీకాంతరావు వంటి రచయితలు.. విశ్వనాథ, సాలూరి రాజేశ్వరరావు, చిత్తరంజన్ వంటి స్వరకర్తలు.. ఘంటసాల, బాలమురళికృష్ణ, బాల సరస్వతి, అనసూయ, సుశీల, శ్రీరంగం గోపాలరత్నం వంటి గాయక శిఖామణులు లలిత సంగీతానికి పరిపుష్టిని చేకూర్చారు. మల్లవరపు విశ్వేశ్వర రావు రచించిన ఒక మానస బోధగేయం%౩% 'మరపురాని కలలు కని, మరుదినమ్ము మేలుకొని నిరాశలే/ మిగులునని తెలుసుకొంటివా మనసా/ అలసి యుంటివా మనసా ప్రేమ నిన్న రోజుదని/ నేడు కరిగిపోయెననీ/ వేదనయే రేపటనీ తెల్ల మాయెనా! గుండెలు తల్లడిల్లెనా! మనసా! అలసటా యెనా మనసా!' అంటూ ప్రేమలో విఫలమైనప్పుడు మనసు పడే బాధను చక్కగా వివరిస్తుంది. ఒకరిపై ప్రేమ కలగాలన్నా లేదా ఏ విధమైన భావన కలగాలన్నా మనసుదే కీలకపాత్ర. కనుక ఈ గీతంలో ప్రేమ విఫలమైనప్పుడు కలిగే బాధను మనసే పడుతున్నట్టు భావించి కవి ఈ గీతాన్ని రాశారు. అలాగే కృష్ణశాస్త్రి కూడా 'ఒదిగిన మనసున, పొదిగిన భావం' అన్న లలితగీతానికి ఈమని శంకరశాస్త్రి సంగీతం సమకూర్చారు.

### జానపద సాహిత్యంలో

జానపద సంగీతం, సాహిత్యం పల్లె ప్రజల్లో అసువుగా పుట్టాయి. వీటికి సాధారణంగా రచయితలుండరు. ఉన్నా తెలియదు. పల్లెల్లో బుర్రకథలు, హరిదాసులు, యాచకుల వద్ద మనకు వినిపిస్తూ ఉంటాయి. ఇటువంటి వాటిలో ఎక్కువగా మనసుకు సంబంధించిన జ్ఞాన, వైరాగ్యాలను చూపే తత్వసాహిత్యం ఉంటుంది. 'ఇల్లు వాకిలి నాది ఇల్లాలు నాదనచు ఏల భ్రమసితివయ్య మనసా! కాలుని వలలోన/కానక చిక్కితివి కడతేరుటే త్రోవమనసా ఒంటరిగ యాగంటి దాసుని మదిలోన జంట బాయక వుండు మనసా' అంటూ సాగిన జానపద గేయం యాగంటి లక్ష్మప్ప రాసిన గేయంగా, 'ఆంధ్రుల కీర్తన వ్మాయ కళాసేవ' అని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ గ్రంథంలో ఉన్నది. ఇటువంటి జానపద గేయాలు జ్ఞాన భాండాగారాలు. తర్వాతి తరాలవారి కోసం వీటిని భద్రపరచడం మన బాధ్యత.

### చలనచిత్ర సంగీతం..

మనసు గురించి పద్యాలతో ప్రారంభమై, నవరసాలను కురిపిస్తూ, అనేక రీతులను తనలోకి తీసుకుంటూ శాస్త్రీయ, లలిత, జానపద సంగీతాలకు దీటుగా చలనచిత్ర సంగీతం ఆవిర్భవించింది. సినీ గేయ రచయితల లో ఒకరైన ఆత్రేయకు మనసు కవి అని పేరు. మనసునే ప్రధాన కవితా వస్తువుగా తీసుకొని ఆయన ఎన్నో పాట లు రాశారు. వాటిలో మనసు స్వరూపాన్ని, స్వభావాన్నీ చక్కగా చూపిన ఈ పాట 'గుప్పెడు మనసు' లోనిది. 'మౌనమే నీ భాష ఓ మూగ మనసా తలపులు ఎన్నెన్నో కలలుగా కంటావు కల్లలు కాగానే కన్నీరు అవుతావు చీకటి గుహ నీవు చింతల చెలి నీవు నాటక రంగానివే మనసా/ ఎందుకు వలచేవో /ఎందుకు వగచేవో'.. ఎందుకు రగిలేవో మనసా' అని ఈ పాట సాగుతుంది. మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడిన ఈ పాట ప్రేక్షకుల మనసును దోచుకున్నది. నిజానికి, అనుకూల పరిస్థితుల్లో కంటే ప్రతికూల పరిస్థితుల్లోనే మనసు ఉనికిని గుర్తిస్తాం. ఇలా క్షణిక ఆనందాల వైపు తిరిగే మనసును, దాని స్వభావాన్ని ఎత్తి పొడుస్తూ, బతిమాలుతూ, ప్రేమ, ఆనందం, బాధ కలబోస్తూ, మనసు మీద రాసిన కవిత్వం, సాహితీ ప్రపంచంలో ఒక విశిష్ట స్థానం సంపాదించుకున్నది. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది.

## మీలా కుంభకోణాలు చేస్తారు అనుకుంటే ఎలా కేటీఆర్ ...?

**ఎంపీ చామల**

**అందాల పోటీల పట్ల ప్రజలను తప్పుదోవ పట్టియడం తగదు**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 6 :** ఫార్ములా ఈ కార్ రేస్ ల అందరూ కుంభకోణాలు చేస్తారు ,అనుకుంటే ఎలా కేటీఆర్ అంటూ ,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు.అందాల పోటీలపై విషం కట్టడం కేటీఆర్ కు తగదు అని ఎంపీ చామల్ కిరణ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిస్ వరల్డ్ పోటీలపై ప్రజలను తప్పుదోవ పట్టించే విషయం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఫైర్ అయ్యారు. పోటీలకయ్యే ఖర్చు కేవలం రూ.27 కోట్లు మాత్రమే.. ఇందులో చాలా వరకు స్పాన్సర్ లు నుంచే సేకరిస్తుంది అని తెలిపారు. ఒక మాజీ ముఖ్యమంత్రి కొడుకుగా మున్సిపల్ శాఖ మంత్రి పదవిలో ఉండి నిబంధనలు అతిక్రమించి ఫార్ములా ఈ కార్ రేస్ లాగా మీరు చేసినట్టే.. అందరూ కుంభకోణాలు చేస్తారను కుంటే ఎలా కేటీఆర్ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి వెంటనే సమర్పించాలి

**రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై మండల స్థాయి బ్యాంకర్ ల సమావేశాలు.**

**పథకం జిల్లా సమన్వయకర్త టీ నాగిరెడ్డి**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేనా న్యూస్ ,మే 6 :** రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను ,పూర్తిస్థాయిలో డేస్క్ పరిశీలన చేసి వెంటనే సమర్పించాలని, ఎంపీడీవో లు ,మున్సిపల్ కమిషనర్ లకు పథకం జిల్లా సమన్వయకర్త టీ నాగిరెడ్డి సూచించారు.పథకం అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక , బ్యాంకు లింకేజ్ ప్రక్రియలను సమీక్షించేందుకు జిల్లాలోని వివిధ మండలాలలో మండల స్థాయి బ్యాంకర్ ల సమితి సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాల్లో పథకం జిల్లా సమన్వయకర్త టి. నాగిరెడ్డి పథకం మార్గదర్శకాలను వివరించి, ఎంపిక ప్రక్రియలో మండల అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు) , బ్యాంక్ మేనేజర్ లు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.మే 10వ తేదీ నాటికి తాత్కాలిక లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జినుకల శ్యామ్ సుందర్ , బ్యాంకులు ఎంపీడీవోలు , మున్సిపల్ కమిషనర్ లు సమన్వయంతో పని చేసి, బ్యాంకులకు పంపిన జాబితాలను పరిశీలన చేసి, దినసరి పరిశీలన పురోగతిని ఎంపీడీవో ల ద్వారా ప్రధాన కార్యాలయానికి అందించాలని ఆదేశించారు. భువనగిరి, బిబినగర్, బొమ్మలరామారం, పోచంపల్లి, తుర్కపల్లి, ఆలేరు, మోటకొండూర్, రాజపేట, యాదగిరిగుట్ట మండలాల ఎంపీడీవో లు, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా బీసీ ,మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ కె. శివరామకృష్ణ బ్రాంచ్ మేనేజర్ లు, సమావేశంలో పాల్గొన్నారు.

## పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య



**సంగారెడ్డి జిల్లా తెలంగాణ సేన న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈరోజు బాలసదన్ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించటం జరిగినది.ఈ సదస్సు లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు.మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.

## జై వై జి ఫౌండేషన్ పదిలో జిల్లా మొదటి స్థానం విద్యార్థికి ప్రోత్సాహకం

**ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి 10 ఆర్థిక సహాయం**

**విజ్ఞాన్ హై స్కూల్ చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డికి అభినందనలు**

**ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త ,బి ఆర్ ఎస్ జిల్లా యువ నాయకుడు జడల యశిల్ గౌడ్**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,మే 6 :** జిల్లాలో పది ఫలితాలలో మొదటి స్థానం తో, ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి జై వై జి ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త, బి ఆర్ ఎస్ యువ నాయకుడు జడల యశిల్ గౌడ్ ప్రోత్సాహకం అందజేశారు.మంగళవారం భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్ కు చెందిన ఎం. అక్షయ ను శాలువాతో సత్కరించి ,పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. విద్యార్థులు పై చదువుల కొరకు ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని సందర్భంగా తెలిపారు. హై స్కూల్ కరస్పాండెంట్ పగిడాల జలంధర్ రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం విరిగిన విద్యుత్ స్తంభాలు

**టీపీసీసీ సభ్యులు రామానంద్**



**నర్సంపేట తెలంగాణ సేన :** నిన్న అర్ధరాత్రి భీకరమైన ఈదురు గాలులతో కురిసిన వర్షానికి నర్సంపేట పట్టణానికి చెందిన 19వ వార్డులో విరిగిన చెట్లను తొలగిస్తూ, విరిగిన విద్యుత్ స్తంభాలను మున్సిపల్ సిబ్బందితో కలిసి మరమ్మత్తులను చేయిస్తున్న టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ గారు.

## ములుగు మండలం బిజెపి అధ్యక్షుడిగా లక్ష్మణ్ గౌడ్ నియామకం



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా ములుగు మండల బిజెపి అధ్యక్షుడిగా లక్ష్మణ్ గౌడ్ నియామకమయ్యారు, మంగళవారం సిద్దిపేట పట్టణ కేంద్రంలో బిజెపి కార్యాలయంలో ములుగు మండల బిజెపి అధ్యక్షుడిగా నియామకమైన లక్ష్మణ్ గౌడ్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్, ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి ములుగు మండల అధ్యక్షుడిగా నాకు అవకాశం రావడానికి సహకరించిన ఎంపీ రఘునందన్ రావు, ఎంపీ ఈటెల రాజేందర్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ బిజెపి నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, బిజెపి అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ములుగు మండలంలో గ్రామ గ్రామాన బిజెపి బలోపేతానికి, కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ బిజెపి నాయకత్వం అడుగుజాడల్లో ముందుకు సాగుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం కోసం నా వంతు శక్తి మేరకు పనిచేస్తానని అన్నారు, ప్రజా సంక్షేమ పాలన బిజెపి కే సాధ్యమని అన్నారు.

## సోలార్ పవర్ మైక్రో గ్రిడ్ స్మార్ట్ గ్రిడ్

**వినియోగించడానికి అవకాశాల ను విశద పరిచిన**

**ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ పి నవీన్ కుమార్**



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, మే 6 :** సోలార్ పవర్, మైక్రో గ్రిడ్ ,స్మార్ట్ గ్రిడ్ ల విశిష్టతలను వాటిలో ఏఐ వినియోగించడానికి గల అవకాశాలను ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పి నవీన్ కుమార్ ఉద్బోధించారు. మంగళవారం కీసర బోగారం లో హోలీ మేరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఐ.సి. యస్. యస్.ఆర్ స్పాన్సర్ చేసిన "ఇన్నోవేషన్ అండ్ ఎమర్జింగ్ ట్రెండ్స్ జి వి ఫర్ ఎస్టాబ్లిష్మెంట్ యొక్క సోలార్ మైక్రోగ్రిడ్ టు ప్రొవైడ క్లీన్ ఎనర్జీ విత్ ఎ.ఐ ఫర్ నెక్స్ట్ జనరేషన్ " అనె రెండు రోజుల జాతీయ సెమినార్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి 'ఓ.యు. ఆచార్యులు పి. నవీన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మైక్రోగ్రిడ్ అనుసంధానం ఆవశ్యకతను, సమస్యలు, పరిష్కారాలను హెచ్ ఐఇఇ, సి.ఇ.ఓ మధన్మోహన్ వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మెన్ డాక్టర్ అరిమండా సిద్ధార్థ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జె. బి.వి. సుబ్రమణ్యం, కన్వీనర్ ప్రొఫెసర్ ఎమ్. శర్వణన్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## వ్యవసాయ మీద భరోసా నమ్మకాన్ని కలిగించాలి

**రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో**

**లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, మే 6 :** వ్యవసాయ మీద భరోసా నమ్మకాన్ని కలిగించాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ కోరారు.మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిందని, అందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.రైతాంగ సమస్యలను, వ్యవసాయానికి కావలసిన పనిముట్లను అందించాలి అని సూచించారు. అకాల వర్షం ఇతర సమస్యలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో రైతులకు పటిష్టమైన ప్రత్యేక చట్టాలు చేసి వ్యవసాయం మీద ఒక భరోసా, నమ్మకాన్ని, కల్పించే విధంగా ఉండాలని అధికారులను కోరారు. ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించి రైతులకు అవగాహన కల్పించి అధిక దిగుబడి వచ్చే విధంగా కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారి మండల వ్యవసాయ అధికారులు, మండలంలోని వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాత్రంతా ఉంచిన పాల గిన్నెను 2 నిమిషాల్లో ఎలా శుభ్రం చేయాలో మీకు తెలుసా



రాత్రంతా బయట ఉంచిన పాల గిన్నెను శుభ్రం చేయడం నిజంగా కష్టమే. పాలు విరిగిపోయినప్పుడు లేదా పాలతో గిన్నెలో అలాగే ఉంచినప్పుడు పాలకు సంబంధించిన మీగడ గిన్నెకు గట్టిగా అతుక్కుపోతుంది. సాధారణంగా కడగడం చాలా కష్టం. అయితే, ఈ మరకలను సులభంగా తొలగించగల కొన్ని ఇంటి నివారణలు ఉన్నాయి.

**1. వేడి నీరు, బేకింగ్ సోడా :** ముందుగా గిన్నెలో వేడి నీటిని పోసి కాసేపు నాననివ్వండి. తరువాత 1 టీస్పూన్ బేకింగ్ సోడా చల్లుకోండి. కొద్దిసేపు ఆగి స్పాంజ్ లేదా గట్టి బ్రష్ తో రుద్దండి. ఇది ఎండిన పాలు సులభంగా బయటకు రావడానికి సహాయపడుతుంది.

**2**. నిమ్మరసం లేదా వెనిగర్ ఉపయోగించడం నిమ్మరసం లేదా తెల్ల వెనిగర్ సహజ ఆమ్లంగా పనిచేస్తుంది. ఇది పాల ప్రోటీన్ పొరపై బాగా పనిచేస్తుంది. గిన్నెలో నిమ్మరసం లేదా వెనిగర్ పోసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత స్క్రబ్ చేసి శుభ్రం చేసుకోండి.

**3**. ఉప్పు, వేడి నీరు ఒక సహజ స్క్రబ్బర్. గోరువెచ్చని నీటితో కొంచెం ఉప్పు కలిపి, ఆ నీటితో గిన్నెను నానబెట్టండి. తర్వాత ఎండిన పాలను రుద్దండి.

**4**. ఒక గిన్నెలో కొంచెం డిష్ వాషింగ్ లిక్విడ్, వేడి నీటిని పోసి రాత్రంతా నానబెట్టినట్లయితే, ఉదయం సులభంగా కడగవచ్చు. పాల వాసనను కూడా తొలగిస్తుంది.

**5**. పాత టూత్ బ్రష్ లేదా స్పాంజ్ ఉపయోగించండి . మీ చేతులు చేరలేని మూలల్లో పాత టూత్ బ్రష్ ఉపయోగించండి. ఇది మూలలకు అంటుకున్న ఎండిన పాలను తొలగించడానికి కూడా సహాయపడుతుంది. కడిగిన తర్వాత పూర్తిగా ఆరబెట్టండి. లేకుంటే వాసన అలాగే ఉండవచ్చు. రాత్రిపూట పాల పాత్రను బాగా కడిగితే తర్వాత ఎలాంటి సమస్యలు ఉండవు. పాలను స్టీల్ లేదా గాజు పాత్రలో నిల్వ చేయడం వల్ల శుభ్రం చేయడం సులభం. ఎండిన పాల గిన్నెను రాత్రంతా శుభ్రం చేయడం మొదట్లో కష్టంగా అనిపించవచ్చు. కానీ పైన పేర్కొన్న చిట్కాలను పాటిస్తే అది సులభం అవుతుంది. మీకు కావలసిందల్లా కొంచెం ఓపిక, సరైన విధానం. మీరు క్రమం తప్పకుండా శుభ్రపరచడం కొనసాగిస్తే, భవిష్యత్తులో మీరు అలాంటి సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.

## కష్టాలతో విసిగిపోయారా.. నిజంగా జీవితాన్ని గెలవాలంటే ఇలా మారి చూపించండి

జీవితంలో ఎత్తు పల్లాలు అనివార్యం. అవి మనల్ని బలపరిచే మెట్ల వంటివి. వైఫల్యాలను సవాళ్లుగా, విజయాలను ప్రోత్సాహంగా భావించండి. సానుకూల దృక్పథం, కృషి, సహనంతో జీవిత నిచ్చెనను ఎక్కండి. ప్రతి అడుగు మీకు కొత్త గమ్యాన్ని చూపిస్తుంది. ఈ ఎత్తు పల్లాలను స్వీకరించి, మీ జీవితాన్ని విజయవంతంగా, సంతోషంగా మార్చుకోండి. ఇందుకు ఈ సీక్రెట్ టిప్స్ మీకు ఉపయోగపడతాయి. జీవితం ఒక సుదీర్ఘ ప్రయాణం, ఇందులో ఎత్తు పల్లాలు సహజం. విజయాలు, వైఫల్యాలు, సంతోషాలు, బాధలు ఈ ప్రయాణంలో భాగమే. ఈ ఎత్తు పల్లాలు జీవిత మెట్లపై మనం ఎక్కే మెట్ల వంటివి. ప్రతి అడుగు మనల్ని కొత్త అనుభవాల వైపు, బలమైన వ్యక్తిత్వం వైపు నడిపిస్తుంది. జీవితంలోని ఈ ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో ఎలా స్వీకరించాలో, అవి మనల్ని ఎలా ఉన్నతంగా నిలబెడతాయో తెలుసుకుందాం.



ఎత్తు పల్లాలు.. జీవితంలో అనివార్యం

జీవితంలో ప్రతి వ్యక్తి విజయాలను, వైఫల్యాలను ఎదుర్కొంటాడు. విజయం మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపితే, వైఫల్యం ఓపికను, సహనాన్ని నేర్పిస్తుంది. ఈ రెండూ లేకపోతే జీవితం రుచిహీనంగా మారుతుంది. ఒక విజయవంతమైన వ్యక్తి కథను చూస్తే, దాని వెనుక అనేక వైఫల్యాలు, సవాళ్లు దాగి ఉంటాయి. ఉదాహరణకు, థామస్ ఎడిసన్ వేల సార్లు విఫలమైన తర్వాతే బల్బును కనుగొన్నాడు. వైఫల్యం అతన్ని ఆపలేదు, బదులుగా కొత్త మార్గాలను చూపించింది.

వైఫల్యం: ఒక అవకాశం

వైఫల్యాన్ని చాలామంది ప్రతికూలంగా చూస్తారు. కానీ, వైఫల్యం అనేది కొత్త పాఠాలను నేర్చుకునే అవకాశం. ఇది మన బలహీనతలను తెలియజేస్తుంది, మనలో మెరుగైన వ్యక్తిని తీర్చిదిద్దుతుంది. ఒక పరీక్షలో విఫలమైన విద్యార్థి మరింత కష్టపడి, తన లోపాలను సరిదిద్దుకుని విజయం సాధిస్తాడు. అదే విధంగా, వ్యాపారంలో నష్టపోయిన వ్యక్తి కొత్త వ్యూహాలతో మరింత బలంగా తిరిగి వస్తాడు. వైఫల్యం మనల్ని నిరాశపరచడానికి కాదు, మనల్ని మరింత దృఢంగా నిలబెట్టడానికి.

విజయం: కృషి ఫలం

విజయం అనేది కష్టపడిన వారికి లభించే బహుమతి. ఇది మనలో ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. అయితే, విజయం శాశ్వతం కాదు. దానిని నిలబెట్టుకోవడానికి నిరంతర కృషి, నేర్చుకునే తత్వం అవసరం. ఒక విజయవంతమైన వ్యక్తి తన విజయాన్ని గర్వంగా భావించకుండా, దానిని మరింత ఎదగడానికి ఒక మెట్టుగా భావించాలి. ఉదాహరణకు, ఒక క్రీడాకారుడు ఒక పోటీలో గెలిచిన తర్వాత మరింత కష్టపడి, కొత్త లక్ష్యాలను సాధిస్తాడు.


ఎత్తు పల్లాలను స్వీకరించడం

జీవితంలో ఎత్తు పల్లాలను సానుకూల దృక్పథంతో స్వీకరించడం చాలా ముఖ్యం. ఈ క్రింది చిట్కాలు ఈ ప్రయాణంలో సహాయపడతాయి. ప్రతి అనుభవం ఒక పాఠంగా భావించండి. వైఫల్యం వచ్చినప్పుడు నిరాశ చెందకుండా, దాని నుండి నేర్చుకోండి. చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకోండి. ప్రతి లక్ష్య సాధన మీకు ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. విజయం రాత్రికి రాత్రి సాధ్యం కాదు. సహనంతో, క్రమశిక్షణతో ముందుకు సాగండి. కుటుంబం, స్నేహితులు, గురువుల మద్దతు తీసుకోండి. వారి సలహాలు, ప్రోత్సాహం మీ బలాన్ని పెంచుతాయి. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి.

జీవితాన్ని ఇలా గెలిచేయండి..

జీవితం అనేది ఒక నిచ్చెన లాంటిది. ప్రతి ఎత్తు, ప్రతి పల్లం ఒక మెట్టు. ఈ మెట్లను ఎక్కడానికి ధైర్యం, సహనం, నమ్మకం అవసరం. ఒక మెట్టు జారినా, మరో మెట్టును గట్టిగా పట్టుకోవడం నేర్చుకోవాలి. ప్రతి అడుగు మనల్ని ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి నష్టాలను ఎదుర్కొని, కొత్త వ్యూహాలతో మళ్లీ విజయం సాధించాడు. అదే విధంగా, ఒక విద్యార్థి పరీక్షలో విఫలమై, మరింత కష్టపడి ఉత్తీర్ణత సాధించాడు. ఈ కథలు మనకు ఒకటే చెబుతాయి. మనం ఆగిపోకపోతే ఎత్తు పల్లాలు మనల్ని ఆపలేవు

## ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో తెలుసా దీని గురించి మీరెప్పుడైనా ఆలోచించారా



నిత్య జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమైపోయింది. దీని వాడకాన్ని మనం తగ్గించలేకపోతున్నాం. ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని.. ప్లాస్టిక్ ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనేది కాదనలేని సత్యం. అయినప్పటికీ మనం నిత్య జీవితంలో దాని వాడకాన్ని తగ్గించలేకపోతున్నాం. మనం ఆహార వినియోగం, నిల్వ నుంచి ప్రతి దశలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నాం. అంతేకాదు మనం ప్లాస్టిక్ వాడిన తర్వాత ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నాం కూడా. అయితే మన చుట్టూ ఉన్న జంతువులు తెలియకుండానే ఈ కవర్లను తిని ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇందులో ఆవుల సంఖ్య అత్యధికం. ఇది ఇప్పటి సమస్య కాదు.. ఈ సమస్య చాలా సంవత్సరాలుగా ఆవుల పాలిట శాపంగా మారింది. ఆవులు ప్లాస్టిక్ తినడం మంచిది కాదని అందరికీ తెలుసు. కానీ వాటిని ఎలా నిరోధించాలో? ఆవులకు ఎలాంటి ప్రమాదాన్ని కలిగిస్తుందో? చాలా మందికి అవగాహన లేకపోవడం దురదృష్టకరం. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. నేటికీ ప్లాస్టిక్ అనేక పశువుల మరణాలకు కారణమవుతోంది. మేత మేసే సమయంలో ఆవులు రోడ్లపై పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తినే ధోరణి పెరుగుతోంది. ప్లాస్టిక్ తినడం వల్ల చనిపోయిన జంతువుల కళేబరాలను కాకులు, గద్దలు కూడా ముట్టుకోవు. అంతేకాకుండా ఆవులను ప్లాస్టిక్ తినవద్దని మనం చెప్పలేం. వాటికి మానవ భాష అర్థంకాదు. అయితే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా మనం ఈ సమస్యను నివారించవచ్చు. మనం వీలైనంత వరకు ప్లాస్టిక్‌లోని ఆహారాన్ని తినాలి. జంతువులకు ఆహారంగా వాటిని పారవేయడం మానేయాలి. అప్పుడే ఇలాంటి సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించవచ్చు. ఆవులు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందంటే..? కడుపులో ప్లాస్టిక్‌లు జీర్ణం కావు. దీనివల్ల పశువులు చనిపోతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం వల్ల చనిపోయే జంతువులలో, ఆవుల సంఖ్య మరింత ఎక్కువ. ఆవుల దవడల నిర్మాణం వాటికి ఏమి తింటున్నాయో తెలియదని విధంగా ఉంటుంది. అవి ఆహారాన్ని నమిలినప్పటికీ, వాటి పెదవులు వ్యర్థాలను గుర్తించేంత సున్నితంగా ఉండవు. దీని కారణంగా ఆవులు ప్లాస్టిక్‌ను తింటున్న విషయాన్ని అవి గ్రహించలేవు. పైగా వాటికి వాంతులు చేసుకోవడం రాదు. దీంతో ఆవుల కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ఇతర ఆహారాన్ని తినడానికి వీలు లేకుండా ఉంటుంది. ప్లాస్టిక్ మాత్రమే కాదు చనిపోయిన ఆవుల కడుపులో పదునైన ఇనుప ముక్కలు, మేకులు కూడా కనిపిస్తాయి. ఇటువంటి లోహ వ్యర్థాలు ఆవుల కడుపు, ప్రేగులలోకి ప్రవేశించి వాటి ప్రాణాలను హరిస్తున్నాయి.

## సైలెంట్ కిల్లర్ ప్రాణాలు తీస్తుంది వేసవిలో మీ గుండె జర భద్రం ఎందుకంటే

శీతాకాలంలోనే కాదు, వేసవిలో కూడా గుండె ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.. గుండెపోటు ప్రమాదం వేసవిలో ఎంత ఉంటుందో శీతాకాలంలో కూడా అంతే ఉంటుంది. కాబట్టి, ఇప్పటికే గుండె రోగులుగా ఉన్నవారు వేసవిలో కూడా తమ గుండె ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. వేసవిలో గుండెపై ఎక్కువ ఒత్తిడి కలిగేలా ఎలాంటి పనులు చేయకూడదు.. ఇది కాకుండా, వేసవిలో గుండెపోటు కేసులు.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇంకా ఏమి చేయాలి.. నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండి కష్టపడి పనిచేసే వారికి గుండెపోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.. చిన్న నిర్లక్ష్యం కారణంగా మిమ్మల్ని ఆసుపత్రిలో చేర్చే ప్రమాదం ఉంది. అందువల్ల, వేసవితోపాటు శీతాకాలంలో గుండె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. వేసవిలో మీ ఆహారం, జీవనశైలిలో స్వల్ప మార్పులు చేయడం ద్వారా, మీరు మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. శీతాకాలంలో గుండె ధమనులు ప్రభావితమైనట్లే, వేసవిలో కూడా అవే ప్రభావితమవుతాయి. రెండింటికీ కారణాలు ఖచ్చితంగా భిన్నంగా ఉన్నప్పటికీ.. గుండె సమస్యలు మాత్రం పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.. కాబట్టి, వేసవిలో కూడా గుండె ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలని సూచిస్తున్నారు.

**వేసవిలో పెరుగుతున్న గుండె సమస్యలు.. నిపుణులు ఏం చెబుతున్నారంటే..**

వేసవిలో ఎక్కువసేపు ఎండలో ఉండటం గుండె ఆరోగ్యానికి మంచిది కాదని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సునీల్ కత్యాల్ అంటున్నారు. ఇది మీ శరీరాన్ని వేడి చేస్తుంది.. ఈ పరిస్థితుల్లో శరీరాన్ని చల్లగా ఉంచడానికి, శరీరంలోని అన్ని భాగాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి గుండె ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. అంటే గుండె వేగంగా కొట్టుకుంటుంది.. దీనివల్ల గుండెపై మరింత భారం పెరుగుతుంది. ఇది కాకుండా, మీరు ఎక్కువగా పని చేస్తే, మీకు చెమట ఎక్కువగా పడుతుంది.. దీంతో మీరు డీహైడ్రేషన్ బాధితుడిగా కూడా మారవచ్చు. అలాంటి పరిస్థితులలో గుండెపై ఒత్తిడి కూడా పెరుగుతుంది. దీని కారణంగా, గుండె రోగులకు ఆంజినా (ఛాతీలో నొప్పి, ఒత్తిడి లేదా బిగుతుగా అనిపించే అనుభూతి), గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల, మీ శరీరం వేడెక్కకుండా కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ఎక్కువ వ్యాయామం లేదా పని చేయడం ప్రమాదకరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.



**మీ హృదయాన్ని జాగ్రత్తగా చూసుకోండి..**

వేసవిలో మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం ద్వారా మంచి గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. దీని కోసం, ఎక్కువసేపు ఎండలో ఉండకండి.. మీ ఆహారాన్ని మార్చుకోండి. వేసవిలో చాలా తేలికైన, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. ఆహారంలో ఎక్కువ ద్రవ పదార్థాలు ఉండాలి. కాలానుగుణ పండ్లను తినడం ద్వారా కూడా మీరు హైడ్రేటెడ్‌గా ఉండగలరు.

**మద్యం ధూమపానం నుండి దూరంగా ఉండండి**

దీనితో పాటు, ఎండాకాలంలో మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలి.. మద్యం %-% పొగాకు కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఎండలో చల్లగా ఉండటానికి ప్రయత్నించండి. దీనితో పాటు, ఒత్తిడికి దూరంగా ఉండండి. కొన్ని సందర్భాల్లో ఛాతీలో అసౌకర్యం, నొప్పి.. తీవ్ర అలసట.. లాంటివి గమనిస్తే వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి..

## అరటి కాండంలో దాగిన ఆరోగ్య రహస్యం.. కిడ్నీ వ్యాధులున్న వారికి ఇది దివ్యౌషధం



అరటి కాండం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణ, రక్తపోటు నియంత్రణకు అద్భుతమైన ఆహారం. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ కలిగి వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం ఎంతో ప్రయోజనకరం. మొండి వ్యాధులను సైతం తరిమికొట్టేయగల శక్తి దీనికుంది. పలు రకాల ఆరోగ్య సమస్యలకు దీంతో చెక్ పెట్టేయొచ్చు. ఏ సమస్యలకు ఇది ఎలా పనిచేస్తుందో తెలుసుకుందాం.. వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజంగా దొరికే ఆహార పదార్థాలు కీలక పాత్ర పోషిస్తాయి. అరటి కాండం అటువంటి ఆరోగ్య గని. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉన్న ఈ పదార్థం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణకు అద్భుతంగా తోడ్పడుతుంది. సులభంగా లభించే ఈ ఆహారాన్ని రోజువారీ జీవనంలో చేర్చి శరీరాన్ని ఉత్తేజపరుచుకోండి.

**పోషక విలువలు**

అరటి కాండం నీటి శాతం (95%) ఎక్కువగా కలిగి తక్కువ కేలరీలు (100 గ్రా.కు 30 కేలరీలు) అందిస్తుంది. ఫైబర్ (1.5-2 గ్రా./100 గ్రా.), పొటాషియం (300-400 మి.గ్రా.), విటమిన్ బి6, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్స్, ఖనిజాలు కలిగి శరీర ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

**జీర్ణక్రియకు సహాయం**

అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నివారిస్తుంది. గట్ బ్యాక్టీరియా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**మూత్రపిండాల ఆరోగ్యం**

పొటాషియం, నీటి శాతం అధికంగా ఉండటం మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. కిడ్నీ స్టోన్స్ నివారణకు సహాయపడుతుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. మూత్ర మార్గ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రసం రూపంలో తీసుకోవడం ఈ ప్రయోజనాలను పెంచుతుంది.

**బరువు నిర్వహణ**

తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి బరువు తగ్గడానికి అనువైనది. ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ఆహారంలో సలాడ్‌గా, కూరగా చేర్చడం ప్రయోజనకరం.

**రక్తపోటు నియంత్రణ**

పొటాషియం రక్త నాళాలను సడలించి రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యాంటీఆక్సిడెంట్స్ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. రోజువారీ తీసుకోవడం హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తుంది.

**ఉపయోగించే విధానాలు**


అరటి కాండాన్ని కూరగా, సలాడ్‌గా, రసంగా తీసుకోవచ్చు. రసం తయారీకి కాండాన్ని సన్నగా తరిగి, నీటితో కలిపి జ్యూసర్‌లో వేయండి. కొద్దిగా నిమ్మరసం, ఉప్పు కలపడం రుచిని పెంచుతుంది. కూరలో ఉల్లిపాయలు, మసాలాలతో కలిపి వండవచ్చు.

## వామ్మో ఏనుగు కలలో కనిపించిందా త్వరలో మీకు జరిగేది ఇదేనట





సాధారణంగానే మనందరికీ కలలు రావటం సహజం. అయితే, కొందరికీ కలలో పర్వతాలు .. నదులు .. అడవులు .. జంతువులు కనిపిస్తుంటాయి. అలాంటి కలల్లో అప్పుడప్పుడు పులులు .. సింహాలు, ఏనుగులు కూడా కనిపిస్తుంటాయి. అలాంటి జంతువులు కలలో కనిపించినప్పుడు సాధారణంగానే భయపడుతుంటారు. కొందరు ఆ కలను మరుసటి రోజు ఉదయం ఇతరులతో పంచుకుంటారు. మరికొందరు ఎదుటివారికి చెబితే ఏం జరుగుతుందోననే ఆందోళనకి లోనవుతుంటారు. అయితే కలలో ఏనుగు కనిపిస్తే ఏమౌతుందో తెలుసా..? స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు. స్వప్న శాస్త్రం ప్రకారం, కలలు అనేది కొన్ని సంకేతాలను తెలియజేస్తాని చెబుతారు. ఆయా కల ఆధారంగా మంచి, చెడు అంచనా వేస్తారు. కొందరికి కలలో ఏనుగు తరచుగా కనిపిస్తుంది. అయితే మీకు కలలో ఏనుగు వస్తే, మీ దశ తిరగనుందని అర్థం అంటున్నారు జ్యోతిశాస్త్ర నిపుణులు. మీరు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని అంటున్నారు.



**1 / 5**

కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు. కలలో ఏనుగు కనిపించటంతో ఏదో విధంగా మీకు ధనలాభం గోచరిస్తుందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి కలలు రావటం అంటే మీరు త్వరగా ధనవంతులు కాబోతున్నారని సంకేతం అంటున్నారు. లేదా మీకు ఎలాంటి ఆర్థిక సమస్యలు ఉండవని ముందుగా మీకు అందుతున్న శుభ సంకేతం అంటున్నారు.

**2 / 5**

కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. కలలో ఏనుగు కనిపిస్తే మంచిదేనని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. ఏనుగు కుంభస్థలం .. లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతారు. అందువలన కలలో ఏనుగు దర్శనం వలన సంపదలు లభిస్తాయని అంటారు. ఏనుగును దర్శించుకోవడం వలన దారిద్ర్యం .. దుఃఖం దూరమవుతాయని జ్యోతిశాస్త్ర నిపుణులు చెబుతున్నారు.

**3 / 5**

కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు.. ఏనుగును గజరాజు అంటారు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు. కలలో ఏనుగు కనిపించటం వల్ల వారి జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని అంటున్నారు. వారికి జీవితలో అదృష్టం, ఐశ్వర్యం చేకూరతాయని నమ్ముతారు. అంతేకాదు.. ఏనుగును గజరాజు అంటారు. ఆ సాక్ష్యాత్తు ఆ వినాయకుడి ముఖం కూడా ఏనుగు. అందుకే కలలో ఏనుగు కనిపిస్తే అదృష్టంగా చెబుతారు.

**4 / 5**

అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుంటాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు .. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు. అంతేకాదు.. ఆయా పుణ్య క్షేత్రాల్లో గజ వాహనంగా ఏనుగులు భగవంతుడి సేవలో తరిస్తుంటాయి. గజ ముఖంతోనే వినాయకుడు తొలి పూజలు అందుకుంటూ ఉంటాడు .. అందరి విఘ్నాలను తొలగిస్తూ ఉంటాడు. అలాంటి ఏనుగును కలలోనే కాదు .. బయట చూసినా ఆ ఇంటిల్లిపాదికి మంచి జరుగుతుందని నమ్ముతారు.వామ్మో.. ఏనుగు కలలో కనిపించిందా..? త్వరలో మీకు జరిగేది ఇదేనట..!

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 07 - 05 - 2025

# సీలింగ్ ఫ్యాన్ మొరాయిస్తోందా.. జెట్ స్పీడ్ లో తిరగాలంటే ఈ టిప్స్ ట్రై చేయండి



చలికాలంలో ఒక్క నెంబర్ ఫ్యాన్ స్పీడ్ కే చలి తట్టుకోలేం. అదే ఎండాకాలం వచ్చిందంటే ఫుల్ స్పీడ్ లో పెట్టినా గాలి ఆడదు. దీంతో సమ్మర్ సీజన్ మొత్తం చెమటలతోనే గడిచిపోతుంది. అయితే, ఈ సీలింగ్ ఫ్యాన్ ను ఒక్కసారి ముందే చెక్ చేసుకుంటే ఈ బాధలు తప్పుతాయి. మీ ఫ్యాన్ స్పీడ్ ను పెంచేందుకు ఈ టిప్స్ ట్రై చేస్తే సూపర్ ఫాస్ట్ గా తిరుగుతుంది. వేసవి వేడిలో సీలింగ్ ఫ్యాన్ నెమ్మదిగా తిరిగితే చల్లని గాలి అందక ఇబ్బంది పడతాం. అయితే, కొన్ని సులభమైన చిట్కాలతో ఫ్యాన్ వేగాన్ని పెంచి, గదిని చల్లగా మార్చవచ్చు. మీ ఫ్యాన్‌ను సూపర్ స్పీడ్‌తో తిరిగేలా చేసేయొచ్చు. అందుకు ఈ 8 టిప్స్ పనిచేస్తాయి. వీటిని సరిచేస్తే ఎంత పాత ఫ్యాన్ అయినా సూపర్ స్పీడ్ తో తిరగాల్సిందే. అవేంటో చూసేద్దాం..

ఫ్యాన్ శుభ్రం చేయడం

ఫ్యాన్ రెక్కలపై దుమ్ము, ధూళి పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గుతుంది. ఫలితంగా, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఫ్యాన్‌ను ఆపి, రెక్కలను తడి గుడ్డతో తుడవాలి. రెక్కల రెండు వైపులా శుభ్రం చేయడం ముఖ్యం. అలాగే, ఫ్యాన్ మోటార్ దగ్గర ఉండే బేరింగ్‌లను కూడా శుభ్రపరచాలి. దీనివల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ సాఫీగా తిరుగుతుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి ఫ్యాన్‌ను శుభ్రం చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

కెపాసిటర్ పరిశీలన

సీలింగ్ ఫ్యాన్ వేగాన్ని నియంత్రించే ముఖ్యమైన భాగం కెపాసిటర్. ఇది మోటార్‌కు అవసరమైన శక్తిని అందిస్తుంది. కెపాసిటర్ పాడైతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. కెపాసిటర్ సమస్యను గుర్తించడానికి, ఫ్యాన్ హమ్ చేస్తుందా లేదా చేతితో రెక్కలను తిప్పాల్సి వస్తుందా అని చూడాలి. అలాంటి సంకేతాలు కనిపిస్తే, ఎలక్ట్రీషియన్ సహాయంతో కెపాసిటర్‌ను మార్చాలి. కొత్త కెపాసిటర్ కొనేటప్పుడు, పాత కెపాసిటర్‌తో సమానమైన వోల్టేజ్, కెపాసిటెన్స్ ఉన్నది ఎంచుకోవాలి.

బేరింగ్‌లకు లూబ్రికేషన్

ఫ్యాన్ మోటార్‌లోని బేరింగ్‌లు సాఫీగా తిరగడానికి సహాయపడతాయి. కాలక్రమేణా, ఈ బేరింగ్‌లు దుమ్ము, ధూళితో నిండి, రాపిడి పెరుగుతుంది. ఫలితంగా, ఫ్యాన్ వేగం తగ్గుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, బేరింగ్‌లను శుభ్రపరిచి, లూబ్రికేటింగ్ ఆయిల్ వేయాలి. లూబ్రికేషన్ వల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ వేగవంతంగా తిరుగుతుంది. అయితే, బేరింగ్‌లు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, వాటిని మార్చడం మంచిది.

వోల్టేజ్ సరిచూసుకోవడం

ఫ్యాన్ వేగం వోల్టేజ్‌పై ఆధారపడి ఉంటుంది. ఇంట్లో వోల్టేజ్ తక్కువగా ఉంటే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఇంటి వైరింగ్‌ను ఎలక్ట్రీషియన్‌తో చెక్ చేయించాలి. అవసరమైతే, వోల్టేజ్ స్టెబిలైజర్ ఉపయోగించడం మంచిది. సరైన వోల్టేజ్ అందితే, ఫ్యాన్ గరిష్ట వేగంతో తిరుగుతుంది.

రిమోట్ కంట్రోల్ సమస్యలు

రిమోట్ కంట్రోల్ ఉన్న ఫ్యాన్‌లలో, రిమోట్ సిగ్నల్ ఇబ్బందులు లేదా బ్యాటరీ సమస్యల వల్ల వేగం తగ్గవచ్చు. రిమోట్ బ్యాటరీలను మార్చి, ఫ్యాన్‌కు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉపయోగించాలి. అలాగే, రిమోట్ సరిగ్గా పనిచేస్తుందో లేదో చెక్ చేయాలి. సమస్య కొనసాగితే, రిమోట్‌ను రీసెట్ చేయడం లేదా మార్చడం అవసరం.

మోటార్ సమస్యలు

ఫ్యాన్ మోటార్‌లో దుమ్ము, ధూళి చేరడం వల్ల కూడా వేగం తగ్గవచ్చు. మోటార్‌ను శుభ్రపరిచి, లూబ్రికేషన్ చేస్తే సమస్య తొలగవచ్చు. అయితే, మోటార్ పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, దానిని మార్చడం లేదా కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. మోటార్ పరిమాణం ఫ్యాన్ రెక్కలకు సరిపడినది కాకపోతే కూడా వేగం తగ్గుతుంది. అందుకే, ఫ్యాన్ కొనేటప్పుడు మోటార్ సామర్థ్యాన్ని చెక్ చేయాలి.

ఫ్యాన్ రెక్కల సమతుల్యత

ఫ్యాన్ రెక్కలు సమతుల్యంగా లేకపోతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. రెక్కలు వంగిపోయాయా లేదా సరిగ్గా బిగించలేదా అని చూడాలి. అవసరమైతే, రెక్కలను సరిచేయడం లేదా మార్చడం మంచిది. సరైన పరిమాణంలో, బరువులో ఉన్న రెక్కలు ఫ్యాన్ వేగాన్ని పెంచుతాయి.


కొత్త ఫ్యాన్ కొనుగోలు

పై దశలన్నీ పాటించినా ఫ్యాన్ వేగం పెరగకపోతే, కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. సాధారణంగా, సీలింగ్ ఫ్యాన్ 10-20 సంవత్సరాలు పనిచేస్తుంది. దాని జీవితకాలం ముగిస్తే, కొత్త ఫ్యాన్‌తో మంచి గాలి ప్రవాహాన్ని పొందవచ్చు. కొత్త ఫ్యాన్ కొనేటప్పుడు, గది పరిమాణానికి తగిన రెక్కల పరిమాణం, మోటార్ సామర్థ్యం, శక్తి సామర్థ్యం గలది ఎంచుకోవాలి.

# మే నెలలో టూర్ ప్లాన్ చేస్తున్నారా సమ్మర్లో ఈ బెస్ట్ ప్లేసెస్ మిస్సవ్వకండి











మే నెలలో భారతదేశంలోని ఈ గమ్యస్థానాలు చల్లని వాతావరణం, సుందరమైన ప్రకృతి దృశ్యాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఊటీ, కొడైకానల్, మున్నార్‌లలోని కొండల సౌందర్యం, కన్యాకుమారిలో సముద్ర సంగమం, యెలగిరిలో నిర్మానుష్య వాతావరణం ప్రతి పర్యాటకుడికీ విభిన్న అనుభవాలను పంచుతాయి. ఈ సమ్మర్ సెలవులను ఈ ప్రదేశాల్లో గడపడం ద్వారా మీరు ప్రకృతితో మమేకమై, మరపురాని జ్ఞాపకాలను సృష్టించుకోవచ్చు.

### 1.యెలగిరి, తమిళనాడు

తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

1.యెలగిరి, తమిళనాడు తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

**1 / 5**

### 2. కొడైకానల్, తమిళనాడు

తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, "కొండల యువరాణి"గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

2. కొడైకానల్, తమిళనాడు తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, "కొండల యువరాణి"గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

**2 / 5**

### కన్యాకుమారి, తమిళనాడు

భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది. కన్యాకుమారి, తమిళనాడు భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది.

**3 / 5**

### ఊటీ, తమిళనాడు

తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. డోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది. ఊటీ, తమిళనాడు తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. డోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది.

**4 / 5**

### 3. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్

డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి.

# జీవితాన్ని నాశనం చేసే ఒకే ఒక్క అలవాటు

## ఈ విషయాలపై సెల్ఫ్ కంట్రోల్ మీకుందా



సెల్ఫ్ కంట్రోల్ అనేది జీవితంలో అన్ని అంశాల్లో సమతుల్యతను తెస్తుంది. ఆరోగ్యం, మానసిక శాంతి, సామాజిక సంబంధాలు, విజయం కోసం కంట్రోల్ కీలకం. చిన్న మార్పులతో ఈ అలవాటును పెంపొందించుకోవడం దీర్ఘకాల సంతోషాన్ని అందిస్తుంది. ఒక్కసారి జీవితంపై ఈ పట్టు సాధించగలిగితే మీ లైఫ్ లో ఎన్నో మార్పులు చూడగలుగుతారు. ఇదే మీకు విజయాన్ని మరింత చేరువ చేస్తుంది. జీవితంలో ఆరోగ్యం, సంతోషం, విజయం సాధించడానికి అన్ని అంశాల్లో సెల్ఫ్ కంట్రోల్ అవసరమని నిపుణులు చెప్తున్నారు. నియంత్రణ లేని అలవాట్లు మీకుంటే అవి మీకు కొత్త సమస్యలను తెచ్చిపెడతాయని, సక్సెస్ నుంచి మరింత దూరం చేస్తాయని అంటున్నారు. మరి ఆ సెల్ఫ్ కంట్రోల్ పాటించాల్సిన విషయాలేంటో మీరూ తెలుసుకోండి.

### సెల్ఫ్ కంట్రోల్ ఎందుకు అవసరం..

సెల్ఫ్ కంట్రోల్ అంటే స్వీయ నియంత్రణ జీవన శైలిని సమతుల్యంగా ఉంచుతుంది. ఆహారం, వ్యాయామం, పని, వినోదం వంటి విషయాల్లో అతిగా చేయడం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఉదాహరణకు, అతిగా ఆహారం తీసుకోవడం ఊబకాయానికి, అతిగా పని చేయడం ఒత్తిడికి దారితీస్తుంది. ఏ విషయంలోనైనా కంట్రోల్‌తో ఉండటం దీర్ఘకాల శ్రేయస్సును అందిస్తుంది.

### శారీరక ఆరోగ్యంపై ప్రభావం

ఆహారంలో సెల్ఫ్ కంట్రోల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కేలరీలు, చక్కెర, కొవ్వు పదార్థాలను సమతుల్యంగా తీసుకోవడం బరువు నిర్వహణకు సహాయపడుతుంది. మద్యం, ధూమపానం వంటి అలవాట్లను నియంత్రించడం గుండె ఆరోగ్యం, కాలేయ పనితీరును కాపాడుతుంది. కంట్రోల్‌తో వ్యాయామం చేయడం శరీర దృఢత్వాన్ని పెంచుతుంది.

### మానసిక శాంతికి దోహదం

సెల్ఫ్ కంట్రోల్ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అతిగా ఆలోచించడం, పని ఒత్తిడి, సామాజిక మాధ్యమ వినియోగం మనసును అలసిపోయేలా చేస్తాయి. సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, విశ్రాంతికి ప్రాధాన్యం ఇవ్వడం మానసిక స్థిరత్వాన్ని అందిస్తుంది. ధ్యానం, యోగా వంటి అభ్యాసాలు మనసును శాంతపరుస్తాయి.

### సామాజిక సంబంధాల్లో కంట్రోల్

మాటలు, ప్రవర్తనలో కంట్రోల్‌తో ఉండటం సంబంధాలను బలపరుస్తుంది. అతిగా విమర్శించడం, ఆగ్రహం చూపడం సంబంధాలను దెబ్బతీస్తుంది. ఓపిక, సానుభూతితో సమతుల్యంగా వ్యవహరించడం గౌరవాన్ని సంపాదిస్తుంది. ఇతరులతో సమయం గడపడంలో కూడా కంట్రోల్ అవసరం.

### ఆచరణలో తీసుకోవలసిన స్టెప్స్

సెల్ఫ్ కంట్రోల్‌ను అలవాటు చేసుకోవడానికి చిన్న దశలు వేయండి. ఆహార భాగాలను నియంత్రించండి. పని, విశ్రాంతి కోసం సమయం కేటాయించండి. రోజువారీ లక్ష్యాలను వాస్తవికంగా నిర్దేశించండి. అతిగా ఖర్చు చేయడం, సమయం వృధా చేయడం తగ్గించండి. కంట్రోల్‌తో జీవన శైలిని సమతుల్యం చేయండి.

# గ్యాస్ అసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా ఉపశమనం కోసం ఈ యోగాసనాలు చేయండి



గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ఈ రోజుల్లో చాలా సాధారణ ఆరోగ్య సమస్యలుగా మారాయి. దీనికి కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు. అటువంటి పరిస్థితిలో కడుపు సంబంధిత సమస్యల నుంచి నివారణకు కొన్ని యోగా ఆసనాలు కూడా చేయవచ్చు. అవి ఏంటంటే.. నేటి బిజీ జీవనశైలిలో ప్రజలకు వ్యాయామం చేయడానికి చాలా తక్కువ సమయం దొరుకుతుంది. అంతేకాదు బయటి ఆహారం ఎక్కువగా తినడం, చెడు జీవనశైలి కారణంగా చాలా మందికి కడుపులో గ్యాస్, ఆమ్లత్వం లేదా మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఇటువంటి సమస్యల నుంచి బయటపడేందుకు బాధితులు రకరకాల మందులు తీసుకుంటారు. అనేక రకాల వంటింటి చిట్కాలను ట్రై చేస్తారు. అయితే ఎన్ని చేసినా కూడా ఒకొక్కసారి పెద్దగా ప్రభావం చూపించదు. మీరు కూడా ఈ కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే క్రమం తప్పకుండా యోగా సాధన చేయవచ్చు. ఇందుకు కొన్ని ఆసనాలు ఉన్నాయి.. వీటిని సాధన చేయడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని గురించి యోగా నిపుణుల సలహా తెలుసుకుందాం. వజ్రాసనం, నౌకాసనం, అర్ధ మత్స్యేంద్రాసనం, పవనముక్తాసనం, భుజంగాసనం ద్వారా గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని యోగా నిపుణుడు డాక్టర్ సంపూర్ణ తెలిపారు. మీరు ఈ యోగాసనాలను ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా సాధన చేయాలి. కపాలభాతి, భస్త్రికా వంటి ప్రాణాయామం కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి.

### పూర్వీకుల మేధస్సుకి చిహ్నం ఈ 8 శివాలయాలు.. ఒకే రేఖాంశంపై నిర్మాణం

**నౌకాసనం:** నౌకాసన చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద మీ వీపుపై పడుకుని, మీ చేతులను మీ తొడల దగ్గర నేలపై ఉంచండి. శరీరాన్ని నిటారుగా .. వదులుగా ఉంచండి. దీని తరువాత శ్వాస తీసుకుంటూ, మీ తల, కాళ్ళు , మొత్తం శరీరాన్ని 30 నుండి 45 డిగ్రీల వరకు పైకి ఎత్తండి. శరీరాన్ని పడవ భంగిమలోకి తీసుకురావడానికి ప్రయత్నించండి. మీ పాదాల చీలమండలను మీ కళ్ళకు అనుగుణంగా తీసుకురండి. ఈ %ఎ%- ఆకారపు ఆకారంలో దాదాపు 20 నుంచి 30 సెకన్లు ఉండండి. నెమ్మదిగా గాలి వదిలి మీ సాధారణ స్థితికి తిరిగి చేరుకోండి.

**అర్ధ మత్స్యేంద్రాసనం:** అర్ధ మత్స్యేంద్రాసనము చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద కూర్చోండి. దీని తరువాత కుడి కాలును వంచి, ఎడమ కాలు కింద ఉంచండి. దీని తరువాత ఎడమ కాలును వంచి కుడి కాలు వైపు ఉంచండి. కుడి చేతితో ఎడమ కాలు మోకాలిని పట్టుకుని, ఎడమ చేతిని వెనుకకు ఉంచాలి. మీ మెడను మీ ఎడమ భుజం వైపుకు వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై మరొక వైపు పునరావృతం చేయండి.

**వజ్రాసనము**: వజ్రాసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిని చేయడానికి యోగా మ్యాట్ మీద మోకాళ్లపై కూర్చోండి. దీని తరువాత రెండు పాదాల బొటనవేళ్లను కలిపి, మడమలు పిరుదుల బయటి భాగాన్ని తాకే విధంగా కూర్చోవాలి. మెడ, వీపు, తలను నిటారుగా ఉంచండి. ఇప్పుడు మీ రెండు చేతులను మోకాళ్లపై ఉంచండి. సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. దీని తరువాత నెమ్మదిగా గాలి పీల్చుకుని, వదలండి. మొదట్లో ఈ స్థితిలో 15 నుంచి 20 నిమిషాలు కూర్చుని, క్రమంగా సమయాన్ని పెంచుకోండి.

**పవన్ముక్తాసనం:** పవనముక్తసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఈ యోగాసనం చేయడానికి యోగా మ్యాట్‌పై నేరుగా పడుకోండి. దీని తరువాత, శ్వాస తీసుకుంటూ కాళ్ళను 90 డిగ్రీల వరకు పెంచండి. ఇప్పుడు గాలి వదులుతూ మీ కాళ్ళను వంచండి. మీ మోకాళ్ళను మీ ఛాతీ వరకు తీసుకురావడానికి ప్రయత్నించండి. దీని తరువాత అరచేతితో మోకాళ్ళను పట్టుకోండి. దీని తరువాత మీ తల పైకెత్తి, మీ నుదిటిని మీ మోకాళ్లకు తాకండి. ఇప్పుడు సాధారణంగా శ్వాస తీసుకోండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉన్న తర్వాత, మొదట తలను, తరువాత పాదాలను నేలపై ఉంచి తిరిగి మొదటి స్థానానికి వెళ్ళండి.

**భుజంగాసనము:** భుజంగాసనం జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉండటమే కాదు కడుపు కొవ్వును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఈ ఆసనం వేయడానికి యోగా మ్యాట్ బోర్లా పడుకొని రెండు కాళ్ళు దగ్గరగా ఉంచి నేలమీద ఆనించాలి. రెండు చేతులను ఛాతీకి దగ్గరగా నేలమీద ఉంచాలి. కొద్దిగా శ్వాస పీల్చి, తలపైకి ఎత్తి నడుమును వెనుకకు వీలైనంత వరకు వంచాలి.. ఆకాశం వైపు చూస్తున్నట్లుగా మీ మెడను వెనక్కి వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై నెమ్మదిగా మునుపటి స్థానానికి తిరిగి రండి.

# ఎన్టీఆర్ కు తగ్గట్లే స్ట్రాంగ్ టైటిల్..



ఎన్టీఆర్ క్రేజ్ ప్రస్తుతం పాన్ ఇండియా మార్కెట్ లో గట్టిగానే వైరల్ అవుతోంది. ఆర్ఆర్ఆర్ తర్వాత ఆయన చేస్తున్న ప్రతి ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే వార్ 2తో బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తున్న ఎన్టీఆర్, మరోవైపు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ అనుకుంటున్నారు. కానీ మళ్ళీ మార్చే అవకాశం ఉన్నట్లు టాక్ వస్తోంది. ఎందుకంటే ఇటీవల ప్రదీప్ రంగనాథ్ హీరోగా అదే పేరుతో సినిమా వచ్చిన విషయం తెలిసిందే. దీంతో మేకర్స్ మరొక ఆప్షన్ కోసం చూస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ ఎన్టీఆర్ కోసం లైన్‌లోకి వచ్చింది. డాక్టర్, జైలర్ వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలు తెరకెక్కించిన నెల్సన్ దిలీప్‌కుమార్ ఎన్టీఆర్ కోసం ఓ పవర్‌ఫుల్ స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నాడట. గత కొంతకాలంగా ఎన్టీఆర్ కోసం కథ రెడీ చేస్తున్న నెల్సన్, ఇప్పుడు దీనికి ఒక స్ట్రాంగ్ టైటిల్ కూడా పరిశీలిస్తున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్ స్టైల్‌కి తగ్గట్లు, యాక్షన్ మాస్ మాస్ ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యేలా 'ROCK" అనే టైటిల్‌ను ఫైనల్ చేయబోతున్నారని టాక్.

పాన్ ఇండియా లెవెల్‌లో ఏ సినిమాకైనా అందరికీ అర్థమయ్యే టైటిల్ పెట్టాలని దర్శకుడు అనుకుంటున్నాడు. అందుకే, ఈసారి మాస్ అప్పీల్‌తో పాటు ఇంటెన్స్ అండర్‌టోన్స్ కలిగిన రాక్ అనే టైటిల్ ఫిక్స్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌ను సితార ఎంటర్టైన్మెంట్స్ భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. నిర్మాత నాగ వంశీ ఇప్పటికే నెల్సన్‌తో ఈ సినిమాను త్వరగా సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. నెల్సన్ సినిమాల ప్రత్యేకత ఏమిటంటే, ఆయన యాక్షన్ ఎంటర్టైనర్స్‌కు అద్భుతమైన హాస్యాన్ని మిక్స్ చేయడంలో ఎంతో స్పెషలిస్ట్. జైలర్ లాంటి సినిమా కూడా సీరియస్ యాక్షన్ డ్రామా అయినప్పటికీ, రజినీకాంత్ స్టైల్‌లో కొన్ని ఫన్ మూమెంట్స్‌కి స్పేస్ ఇచ్చారు. ఇప్పుడు ఎన్టీఆర్ సినిమా కోసం కూడా హై-ఆక్టేన్ యాక్షన్, మాస్ ఎంటర్టైనర్, రఫ్ క్యారెక్టర్‌తో కూడిన కథను డెవలప్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వార్ 2, డ్రాగన్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఎన్టీఆర్, 2026లో నెల్సన్ సినిమాను మొదలు పెట్టే అవకాశం ఉంది. వచ్చే ఏడాది చివర్లో ప్రీ-ప్రొడక్షన్ పూర్తయి, అధికారికంగా అనౌన్స్‌మెంట్ రావొచ్చని టాక్. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే బయటకు రానున్నాయి. మొత్తానికి, 'రాక్' అనే టైటిల్ ఎన్టీఆర్ స్టైల్‌కి, ఆయన మాస్ ఇమేజ్‌కి పూర్తి స్థాయిలో న్యాయం చేసేలా ఉందనే చెప్పాలి.

# సినిమా చిత్రం

## ప్రభాస్ 'బక' - ప్రశాంత్ వర్మ ప్లాన్ ఏంటీ?




ప్రభాస్ ప్రతి ప్రాజెక్ట్‌ను ఓ కొత్త లెవెల్ కు తీసుకెళ్లే హీరో. ఆయన కొత్త సినిమాల ప్రకటనలు ఎప్పుడూ అంచనాలను పెంచేస్తాయి. ఇప్పుడు దర్శకుడు ప్రశాంత్ వర్మతో కలిసి ఒక కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కనున్న ఈ భారీ చిత్రానికి 'బక' అనే టైటిల్ పరిశీలనలో ఉందట. మహాభారతంలోని బకాసురుడి కథ ఆధారంగా రూపొందనున్న ఈ ప్రాజెక్ట్, మరోసారి ప్రభాస్ క్రేజ్‌ను పెంచేలా ఉండబోతుందని తెలుస్తోంది.ప్రశాంత్ వర్మ తన 'హనుమాన్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. అంతేకాదు, 'హనుమాన్' కథను మరో దశకి తీసుకెళ్లేందుకు 'జై హనుమాన్' చిత్రాన్ని కూడా ప్రకటించాడు. ఈ యూనివర్స్‌లో భాగంగా ప్రభాస్‌తో ఓ సినిమాను ప్లాన్ చేస్తున్నారని, అందుకు 'బక' అనే టైటిల్ ఫిక్స్ చేశారని టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇప్పటివరకు వచ్చిన పౌరాణిక, మైథలాజికల్ సినిమాల నుంచి ఈ సినిమా పూర్తిగా విభిన్నంగా ఉండబోతుందట. ప్రభాస్ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నా, ఈ కొత్త ప్రాజెక్ట్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసికున్నాడు అనే విషయంలో ఇంకా క్లారిటీ రాలేదు. ప్రత్యేక ఆసక్తి చూపిస్తున్నాడని రకరకాల గాసిప్స్ పుట్టుకొస్తున్నాయి. ప్రస్తుతం 'కల్కి 2898 %ూణ%', 'సలార్ 2', 'రాజా సాబ్' లాంటి భారీ సినిమాల్లో నటిస్తూనే, ప్రశాంత్ వర్మ సినిమాను అంగీకరించడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.

ఈ చిత్రం పూర్తి స్థాయి విజువల్ ఎఫెక్ట్స్ గా ఉండబోతుందని, ప్రభాస్ మరోసారి అద్భుతమైన పాత్రలో కనిపించబోతున్నాడని టాక్. మహాభారతంలో బకాసురుడు అనే రాక్షసుడి కథ అందరికీ తెలిసినదే. గ్రామస్తుల నుంచి బలిగా మనుషులను తీసుకునే బకాసురుడి ప్రస్థానం, ఆఖరికి భీముడి చేతిలో అతను ఎలా ఓడిపోయాడన్నదే ప్రధాన కథ. అయితే, ప్రశాంత్ వర్మ ఈ కథను మరో లెవెల్‌కి తీసుకెళ్లి, మోడరన్ స్టైల్‌లో మలచబోతున్నాడని సమాచారం.ఈ ప్రాజెక్ట్ కూడా ఆయన క్రియేట్ చేస్తున్న మైథలాజికల్ యూనివర్స్‌లో భాగమై ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు 'బక' గురించి అధికారికంగా ఏ సమాచారం రాలేదు. కానీ టాలీవుడ్ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ పైన బిగ్ బజ్ నడుస్తోంది. 'హనుమాన్' తర్వాత ప్రశాంత్ వర్మ మైథలాజికల్ ఫ్రాంచైజీని విస్తరించాలనే ఆలోచనలో ఉన్నాడని, అందులో భాగంగా ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంటోందని టాక్. మరి, 'బక' అఫీషియల్‌గా ఎప్పుడెప్పుడు అనౌన్స్ అవుతుందో చూడాలి.

# ఇండస్ట్రీలో ఎక్చేంజ్ మేళా వెరీ ఇంట్రెస్టింగ్!

ఒకప్పుడు టాలీవుడ్ లో హీరోయిన్లు అంటే ఎక్కువగా బాలీవుడ్ లో సక్సెస్ అయిన భామలే కనిపించేవారు. ముంబై మోడల్స్ ఎక్కువగా దిగుతమతి అయ్యేవారు. కానీ నేడు ట్రెండ్ మారిన సంగతి తెలిసిందే. సౌత్ నుంచి ఎక్కువగా టాలీవుడ్ కి దిగుమతి అవుతున్నారు. అయితే ఈ మధ్య కాలంలో సౌత్ టూ నార్త్..నార్త్ టూ సౌత్ అంటూ ఎక్చేంజ్ మేళా కూడా కనిపిస్తుంది. ఉత్తరాది భామలు దక్షిణాది వైపు రావడం....ఇక్కడ భామలు అక్కడకెళ్లి సత్తా చాటడం అన్నది ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ల గా నీరాజనాలు అందుకుంటోన్న దీపికా పదుకొణే 'కల్కి 2898'తో, 'ఆర్ ఆర్ ఆర్' తో అలియాభట్, టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ భామలిద్దరికీ టాలీవుడ్ లో జోరుగా అవకాశాలు వస్తున్నాయి. కానీ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఇటీవలే సోనాక్షి సిన్హాకూడా 'జఠాధర'తో లాంచ్ అవుతుంది. ఈ సినిమాలో ఓ కీలక పాత్ర పోషిస్తుంది. వాస్తవానికి%-% లింగ%-% సినిమాతోనే సోనాక్షి సౌత్ లో లాంచ్ అయింది. కానీ అప్పుడు కానీ కొనసాగలేదు. %ూశ్రీంశీ =ఝు౦% - అలాంటి డెసిషన్లు టాలీవుడ్ లో సాధ్యం కాదా? తాజాగా సౌత్ మార్కెట్ డిమాండ్ చూసి ముందుకొస్తుంది. అలాగే కియారా అద్వాణీ సౌత్ కంటే ముందే బాలీవుడ్ లో ఫేమస్ అయింది. ఇటీవల రిలీజ్ అయిన 'గేమ్ ఛేంజర్' లోనూ నటించింది. జాన్వీ కపూర్ అయితే టాలీవుడ్ స్టార్ హీరోలే టార్గెట్ గా పని చేస్తోంది. ఇప్పటికే తారక్ తో %-%దేవర%-%లో నటించింది. ప్రస్తుతం రామ్ చరణ్ 16వ చిత్రంలో నటిస్తుంది. అలాగే సిస్టర్ ఖుషీ కపూర్ కూడా కోలీవుడ్ లాంచింగ్ ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. ఇలా బాలీవుడ్ భామల వెల్లువ సౌత్ లో కనిపిస్తుంది. ఇక సౌత్ నుంచి నార్త్ లో సత్తా చాటుతున్న వాళ్లలో రష్మికా మందన్నా ముందు వరుసలో ఉంది. మూడేళ్ల క్రితం %-%గుడ్ బై%-%తో హిందీలోకి ఎంట్రీ ఇచ్చిన రష్మిక ఇప్పుడే స్థానంలో కొనసాగుతుందో చెప్పాల్సిన పనిలేదు. ఇటీవలే 'ఛావా'తో గొప్ప చారిత్రాత్మక విజయం అందుకుంది.యం అందుకుంది ప్రస్తుతం లైన్ లో మూడు నాలుగు సినిమాలున్నాయి. అలాగే సాయి పల్లవి ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ్'లో సీత పాత్రలో నటిస్తోంది. ఎంతో మంది బాలీవుడ్ భామలున్నా నితీష్ తివారీ ఏరికోరి మరీ సాయి పల్లవిని తీసుకున్నారు. అలాగే యంగ్ బ్యూటీ శ్రీలీల కూడా బాలీవుడ్ డెబ్యూ కూడా ఫిక్సైంది. అమ్మడి ఎనర్జీ బాలీవుడ్ కి గనుక కనెక్ట్ అయితే మామూలుగా ఉండదు. అలాగే కీర్తి సురేష్ కూడా హిందీలో సినిమాలతో వెబ్ సిరీస్ ల్లోనూ నటిస్తోంది.



# అనసూయ గోల్డెన్ రాయల్ లుక్.. స్టన్నింగ్!





అనసూయ భరద్వాజ్.. నాన్ గ్లామర్ లుక్‌లో కూడా తనదైన స్టైల్‌తో కట్టిపడేస్తుంటుంది. ఎప్పుడూ ట్రెండీ లుక్స్‌లో దర్శనమిచ్చే ఈ భామ ఈసారి సంప్రదాయ వస్త్రధారణలో కనిపించింది. ఆకుపచ్చ-బంగారు రంగుల పట్టు చీరలో, జరీ అంచుతో మెరిసిపోతూ, విలక్షణమైన ఆభరణాలతో, గజ్జెలు, బిగిన గాజులతో సంప్రదాయాన్ని చాటింది. ఈ ఫోటోషూట్‌లో అనసూయ తన ఎక్స్‌ప్రెషన్స్‌తో, హావాభావాలతో మరోసారి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. రెడ్ బ్యాక్‌డ్రాప్ ముందు కూర్చొని, ఖద్దరు సెట్‌లో రాజసంగా కనిపించిన అనసూయ.. తన హుందాతనాన్ని, సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబించేలా కనిపించింది. వెండితెరపై ఎప్పుడూ స్టైలిష్ లుక్స్‌లో కనిపించే ఆమె ఈసారి రాయల్ లుక్‌లో సరికొత్త అందాన్ని చూపించింది. క్లాసిక్ డిజైన్ బ్లౌజ్, మట్టి రంగుల్లో తళుకులీనే నాజూకైన నగలు ఆమె అందాన్ని మరింత పెంచాయి. కెమెరా ముందు అనసూయ ఇచ్చిన స్టిల్స్ చూస్తుంటే ఆమె స్టైలింగ్‌కు ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టిందని అర్థమవుతోంది. ఆమె చూపులు, హుందాతనం కలిగిన భంగిమలు.. ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫోటోషూట్‌ను షేర్ చేసిన అనసూయపై అభిమానులు కామెంట్స్, లైక్స్‌తో ఓ రేంజ్‌లో స్పందిస్తున్నారు. ట్రెండీ దుస్తులు, మోడ్రన్ అవుట్‌ఫిట్స్‌తోనే కాకుండా.. ఇలాంటి సంప్రదాయ సాంప్రదాయ దుస్తుల్లో కూడా అనసూ ఎంయకుతలా కుదిరిందో ఈ ఫోటోలు చెబుతున్నాయి. ఆమె ఎక్కడి లుక్ అయినా ఒంటి చేసుకుని మెరిసిపోవడం ఆమె ప్రత్యేకత. మరీ ముఖ్యంగా ఈ పట్టు చీరల లుక్‌లో అనసూయ ఎంతో గ్రేస్‌తో కనిపించడం విశేషం. సినీ రంగంలో నటిగా, యాంకర్‌గా, సోషల్ మీడియాలో ఫ్యాషన్ ఐకాన్‌గా మారిన అనసూయ.. ఈ ఫోటోషూట్ ద్వారా మరోసారి తన ట్రెండ్ సెట్టింగ్ స్టైల్‌ను నిరూపించింది. ఆమె అందాన్ని పొగుడుతూ అభిమానులు కామెంట్స్‌తో హోరెత్తిస్తున్నారు. ఇక ప్రస్తుతం ఆమె తెలుగులో పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.



# SSMB29 29 లీక్.. కావాలనే చేశారా?




సూపర్ స్టార్ మహేశ్ బాబు, ఎస్ ఎస్ రాజమౌళి కలయికలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం SSMB29 పై భారీ అంచనాలు ఉన్నాయి. బాలీవుడ్ నుండి టాలీవుడ్ వరకు ఈ సినిమాపై క్రేజ్ ఉండగా, రీసెంట్‌గా ఊహించని లీక్ ఘటన చిత్ర యూనిట్‌ను షాక్‌కు గురిచేసింది. ఓడిశాలోని కోరాపుట్ ప్రాంతంలో జరుతున్న షూటింగ్ నుంచి ఓ వీడియో బయటికి రావడం, అది సోషల్ మీడియాలో వైరల్ కావడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మహేశ్ బాబు ఒక రోల్ చెయిర్‌లో ఉన్న వ్యక్తి దగ్గరికి వెళ్లి, ముందుకు సాగుతున్న సన్నివేశం లీకైనట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు రాజమౌళి సినిమాలకు సంబంధించి కొన్ని లీక్ ఘటనలు జరిగినా, ఈ స్థాయిలో షూటింగ్ ప్రారంభ దశలోనే బయటపడడం ఇదే తొలిసారి. గతంలో బాహుబలి నుండి కొన్ని ఫోటోలు, %===% లోని కొన్ని స్టిల్‌లు బయటికి వచ్చినా, రాజమౌళి వెంటనే వాటిని కంట్రోల్ చేశారు. కానీ ఈసారి %హూవీదీ%29 షూటింగ్ వీడియో లీక్ కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. రాజమౌళి తన సినిమాలకి అత్యంత కట్టుదిట్టమైన భద్రతను కల్పించే దర్శకుల్లో ఒకరు. అంతగా జాగ్రత్తగా ఉండే దర్శకుడి ప్రాజెక్ట్‌కి ఇలా లీక్‌లు కావడం నిజంగా అనూహ్యమైన విషయం. %ూశ్రీంశీ =ఝు౦% - ఇండస్ట్రీలో ఎక్చేంజ్ మేళా వెరీ ఇంట్రెస్టింగ్! అయితే ఈ లీక్ కావాలని జరిగిందా? లేక అనుకోకుండా జరిగిపోయిందా? అనే విషయంలో సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. 'రాజమౌళికి లీక్స్ వస్తాయని తెలియకుండా ఉంటుందా?', 'ఇలాంటి ప్రాజెక్ట్‌కి ఇంత తక్కువ సెక్యూరిటీ ఎలా?' అంటూ చాలా మంది కామెంట్లు పెడుతున్నారు. మరికొందరేమో 'ఇది కావాలని టీమ్ ప్లాన్ చేసిన బజ్ క్రియేషన్..' అనే వాదన వినిపిస్తోంది. అయితే దీనికి కౌంటర్‌గా మరో వర్గం 'రాజమౌళికి బజ్ కోసం లీక్స్ చేయాల్సిన అవసరం ఏముంది? ఆయన సినిమా అంటేనే భారీ స్థాయిలో చర్చ జరుగుతుంది' అంటూ సమాధానం ఇస్తోంది. ఈ లీక్ తర్వాత రాజమౌళి టీమ్ భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమా ప్రధాన పాత్రల్లో మహేశ్ బాబుతో పాటు ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మరికొంతమంది టాప్ స్టార్లు కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమవ్వనున్నట్లు సమాచారం. అయితే ఇలాంటి లీక్‌లు కథ విషయంలో ఆసక్తిని తగ్గించే అవకాశం ఉందని ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ లీక్‌పై రాజమౌళి తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమా నిర్మాణంలో భాగమైన ప్రతి ఒక్కరికి కఠినమైన నాన్-డిస్క్లోజర్ అగ్రిమెంట్‌లు పెట్టారని, అయినప్పటికీ ఈ ఘటన జరగడం ఆయనను ఆశ్చర్యానికి గురిచేసిందని సమాచారం. SSMB29 ఒక భారీ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతుండగా, వచ్చే నెలల్లో మరిన్ని కీలక అప్‌డేట్స్ రానున్నాయి. అయితే ఈ లీక్ జరిగిన నేపథ్యంలో టీమ్ భద్రతను మరింత కఠినతరం చేస్తుందా? లేక ఏమైనా అధికారిక ప్రకటన వస్తుందా? అన్నది చూడాలి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. 2027లో ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోందనే టాక్ వస్తోంది. కానీ ఇప్పుడే ఇలాంటి లీక్‌లు వస్తే, ఇంకా షూటింగ్ జరగాల్సిన మూడు సంవత్సరాల్లో మరెన్ని రకాల అపోహలు క్రియేట్ అవుతాయో అనే టెన్షన్ యూనిట్‌లో నెలకొంది. ఇకపై రాజమౌళి టీమ్ మరింత స్పెషల్ కేర్ తీసుకోవాల్సిందే.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332